www.facebook.com/
newspagelive
facebook
follow me..

RNI No:
TELTEL/2015/64131

మంగళవారం
01 జనవరి 2019

www.newspage.co.in
newspagelive@gmail.com

Postal Regd.No: HNK-41/2015-17

ఏ పార్టీకి అనుబంధం కాని స్వతంత్ర పత్రిక..

న్యూస్ పేజ్

NEWS PAGE Telugu Daily, Published from WARANGAL

సంపుటి: 04 సంచిక: 167 ఎడిటర్: కందికొండ రాజ్‌కుమార్ MBA., MCJ పేజీలు: 8 వెల: రూ. 3/-

Warangal, Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar, Amaravathi, Vishakapatnam, Thirupathi, Vijayanagaram, East Godavari


పాఠకులకు, ప్రకటన కర్తలకు, అభిమానులకు..
2019
నూతన సంవత్సర శుభాకాంక్షలు..
-చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

అత్యవసర విచారణకు..

కుదరదు

- హైకోర్టు విభజనపై స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- ఏపీ న్యాయవాదులకు తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ వీడ్కోలు
- నేడు ప్రమాణస్వీకారణం చేయనున్న హైకోర్టు చీఫ్ జస్టిస్‌లు
- ఏపీకి తరలిన ఉద్యోగులు..

7



- పంచాయితీ ఎన్నికలకు..

లైన్ క్లీయర్

- రిజర్వేషన్ల వివరాలు ఎన్నికల సంఘానికి సమర్పణ
- రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : రాష్ట్రంలో నిర్వహించాలనుకుంటున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంచాయతీరాజ్‌శాఖ పంపించింది. అధే విధంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని స్టేట్ ఎలక్షన్ కమిషనర్‌కు లేఖ రాసింది. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మరో రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పంచాయతీ ఎన్నికల్లో గ్రామాలు, వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో పోటీకి ఆశావహులు సన్నద్ధమవుతున్నారు. కాగా సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులకు, వార్డు అభ్యర్థులకు అర్హతలు, అనర్హతలు తెలంగాణ పంచాయతీరాజ్ నూతన చట్టం -2018 కొన్ని మార్గదర్శకాలను సూచిస్తున్నది. నామినేషన్ పరిశీలన నాటికి అభ్యర్థి వయస్సు 21 ఏళ్లు పూర్తయి ఉండాలి. పోటీ చేసే గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో తప్పని సరిగా ఓటరుగా నమోదై ఉండాలి. ఒక వ్యక్తి ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉంటే ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదు. భార్య చనిపోయిన తరువాత రెండో భార్య ద్వారా ఇంకో సంతానాన్ని పొందితే అతనికి ముగ్గురు సంతానముగా పరిగణిస్తారు. కానీ అతని రెండో భార్య ఒక్క సంతానం కలిగి ఉన్నందున ఆమె పోటీ చేయడానికి అర్హురాలు. ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తికి

- కొనసాగింపు 2లో..



- 'రియల్' రంగంలో పెరుగుతున్న నల్లడబ్బు ప్రవాహం
- అక్రమ సంపాదనను ప్లాట్లు, వెంచర్లలో పెడుతున్న ఆర్థిక నేరగాళ్ళు..
- గతేడాది ఊపందుకున్న రియల్ రంగం
- సామాన్యులకు అందుబాటులో లేకుండా ఇళ్లు, ప్లాట్లు

బ్లాక్‌మనీ!?

కేరాఫ్ రియల్ ఎస్టేట్!?

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

దేశంలో పెద్దనోట్ల రద్దు, బ్యాంకుల ఆంక్షల కారణంగా నియోగదారులకు గతేదాడి భారంగా గడిచింది. బ్యాంకుల్లో ఇప్పటికీ ఆంక్షల కారణంగా ఎటిఎంలలో గదు కష్టాలు తీరలేదు. దీంతో డబ్బు బ్యాంకులకు చేరకుండా రియల్ ఎస్టేట్ రంగానికి మళ్లుతోందని, దీంతో అక్కడా ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఈ రంగంలో సామాన్య మధ్య తరగతికి అందు బాటులో లేకుండా పోయింది. హైదరాబాద్ లాంటి నగరంలో రియల్ ఎస్టేట్ రంగం మధ్య తరగతికి అందు బాటులో ఉండేది. ఇప్పుడు మామూలు ఫ్లాట్ కొనాలంటే అరకోటికి తక్కువగా దక్కని పరిస్థితి ఏర్పడింది. నోట్లరద్దు తరవాత రియల్ రంగం దారి కొస్తుందని ప్రకటించినా అది అడ్డూ అదుపులేని దౌడు గుర్రం లాగా పరుగె డుతోంది. ఇకపోతే ఎన్‌డిఎ సర్కారు వచ్చాక బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వీర్యమవు తోందనడానికి వరుస కుంభకోణాలే సాక్ష్యంగా చెప్పుకోవాలి. మద్యం వ్యాపారి విజయ్‌మాల్యా, ఆభరణాల వ్యాపారి నీరవ్ మోడీ వంటి వారు రూ.వేల కోట్లను బ్యాంకులకు ఎగనామంపెట్టి విదేశాలకు ఉడాయించారు. ఇదే సమయంలో బడా కార్పొరేట్ల బ్యాంక్ రుణాలను ఎన్‌పిఎల పేర బ్యాంకులు మాఫీ చేశాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను బిజెపి సర్కారు దూకుడుగా అమలు చేస్తోంది. బ్యాంకుల విలీనం చేపట్టింది. డిపాజిట్ దార్ల హక్కులను హరించే..

- కొనసాగింపు 2లో..

ఏపీపై కేంద్రానికి నిర్లక్ష్యం

- ఏపీకి రావాల్సిన నిధులను విడుదల చేయలేదు
- స్టీల్ ప్లాంట్‌ను కూడా మనమే నిర్మించుకుంటున్నాం
- పారిశ్రామిక కారిడార్ కోసం గ్రాంట్ ఇవ్వలేదు
- ఫైబర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ నెట్ సేవలు అందిస్తాం
- సేవా, పారిశ్రామిక రంగంలో కొంత వెనుకబడ్డాం
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- పరిశ్రమలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాలపై శ్వేతపత్రం విడుదల



అమరావతి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

రాష్ట్రం అభివృద్ధిలో భాగంగా చేపట్టే పనుల్లో కేంద్ర ప్రభుత్వం దేనికీ స్పందించటం లేదని, నిధులనుసైతం విడుదల చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'రాష్ట్రంలో పరిశ్రమలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి' రంగాలలో నాలుగున్నరేళ్లుగా జరిగిన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శ్వేతపత్రం విడుదల చేశారు. కాగా ఇప్పటి వరకు ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రాల్లో ఇది తొమ్మిదవది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సంపద సృష్టించేందుకు, తలసరి ఆదాయాన్ని పెంచేందుకు పరిశ్రమ, సేవల రంగాలే చోదకశక్తని అన్నారు. పరిశ్రమలు, సేవారంగాల నుంచే అనేక దేశాలు అత్యధిక వృద్ధి సాధించాయని అన్నారు. చారిత్రక కారణాల వల్లే ఏపీలో సేవా రంగం, పారిశ్రామిక రంగం వెనుకబడ్డాయని చంద్రబాబు అన్నారు. 12 శాతం వృద్ధి రావాలని లక్ష్యంగా పెట్టుకుంటే 10.5 వృద్ధి సాధించామని అన్నారు. ఆశించిన వృద్ధి సాధిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందినట్లవుతుందని, నైపుణ్యాభివృద్ధిని పెంచగలగాలని అన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమల్లో అభివృద్ధి సాధిస్తే తప్ప అభివృద్ధి లక్ష్యానికి త్వరగా చేరుకోలేమని పేర్కొన్నారు. సర్వీస్ సెక్టార్‌లో పర్యాటక రంగం కీలకమని.. హెల్త్ టూరిజం, ఎడ్యుకేషన్, టూరిజం గ్రోత్ ఇంజిన్లని చంద్రబాబు అన్నారు. ఢిల్లీ-ముంబై పారిశ్రామిక కారిడార్‌లో మాత్రం పెట్టుబడి పెట్టిన కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం- చెన్నై పారిశ్రామిక కారిడార్ కోసం గ్రాంటు ఇవ్వలేదని, పెట్టుబడి పెట్టలేదని చంద్రబాబు విమర్శించారు. గ్రీన్ ఫీల్డ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పెట్టాలన్న హామీ కార్యరూపం దాల్చలేదని అన్నారు. కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలన్న హామీనీ కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని చంద్రబాబు ఆవేదన

- కొనసాగింపు 2లో..

చంద్రబాబు ఓ గజదొంగ..

- ఇప్పుడు ఆయన కన్ను దేశంపై పడింది
- రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలా అండగా నిలుస్తుంది
- చంద్రబాబు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు
- ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

- వివరాలు 8లో..

కుంతియాతో కాంగ్రెస్ నేతల భేటీ

- ఓటమి స్థానాలపై కోర్టుకు వెళతామని ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి, అధికార దుర్వినియోగంతో కేసీఆర్ గెలిచారని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ కుంతియా అన్నారు. ఓట్ల తొలగింపుపై ఎన్నికల తర్వాత అధికారులు క్షమాపణ చెప్పారని ఆయన గుర్తు చేశారు. ధర్మపురి, కోదాడ, ఇబ్రహీంపట్నంలో ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. ఎన్నికల్లో టీఆర్ఎస్ అక్రమాలపై కమిటీ

- కొనసాగింపు 8లో..

ట్రిపుల్ తలాక్ బిల్లుపై..

దద్దరిల్లిన రాజ్యసభ



- సెలక్షన్ కమిటీకి పంపించాల్సిందేనని ప్రతిపక్షాల ఆందోళన
- ఆందోళనల మధ్య జనవరి 2కి వాయిదా వేసిన చైర్మన్

న్యూఢిల్లీ, డిసెంబర్31 :

ట్రిపుల్ తలాక్ బిల్లును సెలక్షన్ కమిటీకి పంపించాల్సందేనని రాజ్యసభలో విపక్ష సభ్యులు ఆందోళన చేశారు.. ప్రతిపక్షాల ఆందోళన మధ్య ముమ్మారు తలాక్ వ్యతిరేక బిల్లుపై చర్చ జరగకుండానే రాజ్యసభ వాయిదా పడింది. ఒకేసారి ముమ్మారు తలాక్ చెప్పి విడాకులివ్వడాన్ని నేరంగా పరిగణించేందుకు ఉద్దేశించిన నూతన బిల్లు సోమవారం రాజ్యసభ ముందుకు వచ్చింది. అయితే.. ప్రస్తుత రూపంలో ఉన్న బిల్లును అనుమతించేందుకు కాంగ్రెస్ సహా 10విపక్షాలు నిరాకరించాయి. బిల్లును సెలక్షన్ కమిటీకి పంపించాల్సిందిగా ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు. బిల్లును మరింత పరిశీలించేందుకు సెలక్షన్ కమిటీకి పంపాల్సిందిగా రాజ్యసభ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్ కోరారు. ఇది చాలా ప్రాముఖ్యమైన బిల్లు.. కొన్నికోట్ల మంది ప్రజల జీవితాలపై ఈ బిల్లు అనుకూల/ప్రతికూల ప్రభావం చూపుతోందని, అటువంటి ముఖ్యమైన బిల్లును సెలక్షన్ కమిటీ పరిశీలించకుండా ఆమోదింపజేయాలని చూడటం తగదని ఆజాద్ పేర్కొన్నారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా తలాక్ బిల్లును సెలక్షన్ కమిటీకి పంపించాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నాయని తృణమూల్ కాంగ్రెస్ నేత దేరెక్ ఓ బ్రెయిన్ తెలిపారు. తలాక్ బిల్లుపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కానీ కాంగ్రెస్ కావాలనే అడ్డంకులు సృష్టిస్తోందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి విజయ్ గోయల్ అన్నారు. లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో కాంగ్రెస్ మద్దతు తెలిపింది. కానీ ఇప్పుడు మాత్రం అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన

- కొనసాగింపు 2లో..

చలిపులి పంజా!

- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- హిమాలయాల మీదుగా శీతల గాలులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

హైదరాబాద్, డిసెంబర31 (న్యూస్‌పేజ్):

తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పడిపోవడమే గాకుండా చలిగాలులు విపరీతంగా పెరిగాయి. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. శీతల గాలుల నుంచి ప్రజలు రక్షణ చర్యలు తీసుకోవాలని, వృద్ధులు, పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. పెథాయ్ తుపాన్ మొదలు చల్లగాలులు తెలుగు ప్రజలను వణికిస్తున్నాయి. చలి తీవ్రత రాత్రివేళల్లో మరింత ఎక్కువగా ఉంటుంది. విశాఖ ఏజెన్సీని చలి వణికిస్తోంది. లంబసింగిలో అత్యల్పంగా జీరో డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చింతపల్లిలో 1.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. మినుములూరు 3 డిగ్రీలు, పాడేరు, చింతపల్లిలో 4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలో చలిగాలుల తీవ్రత అధికంగా ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లో మూడు డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయింది. గడచిన 10ఏళ్లలో 2010 డిసెంబర్‌లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆ తర్వాత ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోవడంతో వృద్ధులు, పసి పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొగమంచు కారణంగా సూర్యుడు ఉదయం 11 గంటల తర్వాతే దర్శనమిస్తుండటం గమనార్హం. ఈ చలి తీవ్రతకు స్వెట్టర్లు, గ్లౌజులు, మాస్కులు, హీటర్లకు డిమాండ్



- కొనసాగింపు 2లో..


















చలిపులి పంజా..!

- మొదటిపేజీ కొనసాగింపు..

బాగా పెరిగింది. మరోవైపు శీతల గాలుల ఉధృతి పెరగడంతో రాష్ట్ర ప్రజలు చలితో ఇబ్బందుల పాలవుతున్నారు. ఉత్తర, ఈశాన్య భారత రాష్ట్రాల నుంచి రెండువైపులా శీతల గాలులు తెలంగాణవైపు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు సాధారణంకన్నా 6 డిగ్రీల వరకు తక్కువగా నమోదవుతున్నాయి. ఆదిలాబాద్‌లో 5, మెదక్‌లో 8, రామగుండంలో 8, హన్మకొండలో 10, హైదరాబాద్‌లో 11 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

పగటి ఉష్ణోగ్రతలు సైతం సాధారణంకన్నా తక్కువగా ఉంటున్నందున వేడి తగ్గింది. గాలిలో తేమ బాగా తగ్గడంతో పొడి వాతావరణం ఏర్పడుతోంది. రాత్రి చలి, పగలు పొడి వాతావరణం వల్ల ప్రజలు శ్వాసకోశ సమస్యలతో అవస్థలు పడుతున్నారు. మరో రెండురోజులు సైతం చలి ఇదే విధంగా కొనసాగే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సంచాలకుడు వై.కె.రెడ్డి తెలిపారు. ఉత్తరాది నుంచి వచ్చే శీతల గాలులు తొలుత ఉత్తర తెలంగాణలో ప్రవేశిస్తాయని అందువల్లనే ఆదిలాబాద్, మెదక్‌లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా పడిపోవడం సాధారణం అని చెప్పారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చలి వాతావరణం అధికంగా ఉంది. హిమాలయాల నుంచి దేశమంతటికీ శీతల పవనాలు అధికంగా వీస్తున్నాయి.

- గజగజ వణుకుతున్న ఆదిలాబాద్..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి భయానికి ప్రజలు గడపదాటాలంటే భయపడుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. శీతల గాలులు వీచడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రజలు గజగజ వణుకుతున్నారు. రాబోయే రోజుల్లో ఈదురు గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణశాఖ నిపుణులు పేర్కొంటున్నారు. బయట వెళ్లాల్సి ఉంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రికార్డు స్థాయిలో ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం అర్లి(టి)లో అత్యల్పంగా 3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గతేడాది డిసెంబరు 27న నమోదైన 3.8 అత్యల్ప ఉష్ణోగ్రత రికార్డును బ్రేక్ చేసినట్లయింది. ఆదిలాబాద్‌లో 4.4 కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొగమంచు ఆవరించడంతో రహదారులు నిర్మానుష్యంగా మారాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండటంతో లైట్లు వేసుకొని ముందుకు కదలాల్సిన పరిస్థితి నెలకొంది. కుమురం భీం, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోనూ చలి తీవ్రత బాగా పెరిగింది. కశ్మీర్‌ను తలపిస్తున్న ఈ వాతావరణంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మంచిర్యాల జిల్లా తాండూరులో శనివారం ఉదయం 5.3 డిగ్రీలుగా నమోదైంది. 30 ఏళ్లలో తొలిసారి ఇక్కడ కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఇంతగా తగ్గాయి.

మా ఇండ్లలోకి చొరబడాలని చూస్తున్నారు

> **- రిజర్వేషన్‌లలో గుర్తొచ్చిన మతం.. బిల్లు ఆమోదం సమయంలో రాదా?**
> **- పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ**

శ్రీనగర్, డిసెంబర్31 : ట్రిపుల్ తలాక్ బిల్లు తమ కుటుంబ జీవితాల్లో కూడా చిచ్చు పెడుతుందని జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిన విషయం విధితమే. కాగా సోమవారం రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ట్రిపుల్ తలాక్ బిల్లుపై ఆమె తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ బిల్లును తీసుకురావడం ద్వారా బీజేపీ తమ ఇళ్లలోకి చొరబడుతోందంటూ మండిపడ్డారు. ట్రిపుల్ తలాక్ బిల్లు తమ కుటుంబ జీవితాల్లో కూడా చిచ్చు పెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రిపుల్ తలాక్ బిల్లును తేవడం ద్వారా వాళ్లు (బీజేపీ) మా ఇళ్లలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇది మా కుటుంబ జీవితాల్లో కూడా కలతలు రేపుతుందని, మహిళలకు, పురుషులకు కూడా ఆర్థికంగా మరిన్ని కష్టాలు తప్పవన్నారు. విడాకుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న వారిలో నేను కూడా ఉన్నానని, వివాహం విఫలమైన తర్వాత మహిళలకు ఆర్థిక సమస్యలే పెను సవాలుగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. కాగా ముస్లింలకు రిజర్వేషన్ల విషయంలో బీజేపీకి గుర్తుకొచ్చిన మతం... ట్రిపుల్ తలాక్ బిల్లు విషయంలో ఎందుకు గుర్తురాలేదని ముఫ్తీ కేంద్రాన్ని నిలదీశారు. 'ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలని వేము అడిగినప్పుడు... మతపరమైన రిజర్వేషన్లు కుదరదంటూ బీజేపీ తిరస్కరిస్తోందని, కానీ ఇలాంటి చట్టాలు తీసుకొచ్చినప్పుడు మాత్రం పార్లమెంటు వైపు పరుగెడుతోందంటూ ఆమె దుయ్యబట్టారు.

జెసి వర్గీయుల ఆదేశాలతోనే దాడి

అనంతపురం, డిశంబరు31 (న్యూస్‌పేజ్) : కడప పోలీసులపై జేసీ వర్గీయుల దాడి కేసులో హైడ్రామా చోటుచేసుకుంది. టీడీపీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతోనే తనపై దాడి జరిగిందని సీఐ హమీద్ వాంగ్మూలం ఇచ్చినప్పటికి.. ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనకడుగు వేస్తున్నారు. రైడ్ చేశాక ఎమ్మెల్యే జేసీతో మాట్లాడాలని నిందితుడు రషీద్ తనకు ఫోన్ ఇచ్చాడని.. అందుకు తాను నిరాకరించటంతో రషీద్ స్వయంగా జేసీతో మాట్లాడి.. ఆయన ఆదేశాలతోనే తనపై దాడి చేశారని సీఐ హమీద్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే ఈ వాంగ్మూలాన్ని పోలీసులు పక్కన పెట్టేశారు. కానిస్టేబుల్ వాంగ్మూలం ఆధారంగా జేసీ వర్గీయులకే కేసు పరిమితం చేశారు. సీఐ, కానిస్టేబుళ్లతో మాట్లాడేందుకు మీడియాకు అనుమతులు నిరాకరించారు. వైఎస్సార్ సీపీ తాడిపత్రి సమన్వయకర్త పెద్దారెడ్డి మాట్లాడుతూ.. సీఐ హమీద్ ఖాన్ వాంగ్మూలాన్ని పరిగణలోకి తీసుకోవాలని, ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులపై జరిగిన దాడి ఘటనలోనూ రాజకీయాలు సరికాదన్నారు. పోలీసు ఉన్నతాధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగటం సరికాదని హితవుపలికారు. జేసీ వర్గీయుల దాడిలో గాయపడి కిమ్స్ సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కడప పోలీసులను వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి పరామర్శించారు.

ఏపీపై కేంద్రానికి నిర్లక్ష్యం

- మొదటిపేజీ కొనసాగింపు..

వ్యక్తం చేశారు. 'పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారంటీ చట్టం-2017 తెచ్చామని, పరిశ్రమలకు అవసరమైన 74సేవలను నిర్ణీత కాల వ్యవధిలో అందజేయడానికి అవసరమైన చట్టమిదన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ తీసుకొచ్చామని, మొత్తం 19శాఖల నుంచి 69రకాల సేవలను ఈ పోర్టల్ అందిస్తుందన్నారు. 2009-14 మధ్య కాలంలో పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం సగటున ఏటా రూ. 312 కోట్లు మాత్రమే విడుదల చేశామన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల స్థాపిస్తామని చంద్రబాబు తెలిపారు.

ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేశామని, వరుసగా మూడుసార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించామని, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎవర్టన్, పతంజలి, జైన్ ఇరిగేషన్, పార్లే, జెర్సీ, ఇండన్ కాఫీ, ఫ్యూచర్ గ్రూప్, కాంటినెంటల్ కాఫీ, ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్, గోద్రేజ్, ఎస్ హెచ్ గ్రూప్, టాటా ఫుడ్స్, ఐటీసీ, కాన్‌ఆగ్రో, మన్ పసంద్ పరిశ్రమలు వచ్చాయని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. జనవరి 8వతేదీన ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు. దుగరాజపట్నం పోర్టుపై కేంద్రం ఎటూ తేల్చలేదన్నారు. రామాయపట్నం పోర్టుకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. 12 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చామన్నారు. రి 2013లో కరెంట్ సరఫరా సరిగాలేక పరిశ్రమలు దెబ్బతిన్నాయన్నారు. ఏపీకి ఉన్న విశ్వసనీయతే పరిశ్రమలు రావడానికి ప్రధాన కారణమన్నారు. కేంద్రం స్టీల్ ప్లాంట్ ఇవ్వలేదని మనమే శంకుస్థాపన చేసుకున్నామన్నారు.

- ఫైబర్ గ్రిడ్‌తో ప్రతి ఇంటికీ నెట్...

ఫైబర్‌గ్రిడ్ తో ప్రతి ఇంటికీ నెట్ కనెక్షన్ ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. మూడుసార్లు పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహించామన్నారు. 2622 ప్రాజెక్టులపై ఎంవోయూలు, 14లక్షల కోట్ల పెట్టుబడులు అయ్యాయన్నారు. పరిశ్రమ, సేవల రంగాలే చోదకశక్తి అన్నారు. చారిత్రక కారణాల వల్లే రాష్ట్రంలో సేవారంగం, పారిశ్రామిక రంగం వెనుకబడ్డాయన్నారు. తిరుపతిలో రెండు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మెగా ఫుడ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పాఠకులకు గమనిక
పత్రికలో ప్రచురితమైన ప్రకటనలకు/ చేస్తున్న క్లేయిములకు పాఠకులు స్పందించేముందు తగురీతిన విచారణ చేసుకోవాల్సిందిగా మనవి. ప్రకటన కర్తలు చేస్తున్న వాగ్ధానాలకు పత్రిక ఎలాంటి బాధ్యత వహించదు. అంతిమ నిర్ణయం పాఠకులదే. అన్ని కేసులు వరంగల్ కోర్టు పరిధిలోకి వస్తాయి.

ఆన్‌లైన్‌లో చెల్లించండి

న్యూస్‌పేజ్ ప్రకటనకర్తలు, చందాదారులుగా చేరాలనుకునేవారు, తిరిగి తమ చందాలను రెన్యువల్ చేసుకోవాలనుకునే వారు, నగదు రహితంగా కూడా బిల్లును చెల్లించవచ్చు. ఆన్‌లైన్‌లో చెల్లింపులు జరిపేవారు చందా, ప్రకటనల పూర్తి వివరాలు తెలుసుకున్న తరువాతనే చెల్లింపులు జరపాలి. ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించే వారు రిమార్క్స్‌లో తమ పూర్తి పేరును వ్రాయాలి. వివరాలకు సంప్రదించండి **+(91)9392933338**

Name: **NEWS PAGE**
Ac.No.: **62495445116**
State Bank of India
HNK Chowarasta Branch.
IFSC Code: **SBIN0020455**

దద్దరిల్లిన రాజ్యసభ

- మొదటిపేజీ కొనసాగింపు..

ఆరోపించారు. ముస్లిం మహిళల హక్కులకు సంబంధించిన ముఖ్యమైన బిల్లు ఆమోదం పొందకుండా కాంగ్రెస్ ఇతర పార్టీలతో కలిసి రాజకీయం చేస్తోందని ఆయన మండిపడ్డారు. దీంతో పాటు కావేరి జలాలు, ఇతర అంశాల విషయంపై నేతలు ఆందోళనలకు దిగడంతో రాజ్యసభ జనవరి 2కి వాయిదా పడింది.

ఖాదర్ ఖాన్ మరణించలేదు

- ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు: తనయుడి వివరణ

ముంబై,డిశంబరు31 : బాలీవుడ్ నటుడు కాదర్‌ఖాన్ కన్నుమూశాంటూ వస్తున్న వార్తలను ఆయన కుమారుడు సరఫ్‌రాజ్ ఖండించారు. తాజాగా సరఫ్‌రాజ్ మీడియాతో మాట్లాడుతూ ఖాన్ కెనడాలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆయన చనిపోయారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. కాగా కాదర్‌ఖాన్ తన కుమారునితో పాటు కెనడాలో ఉంటున్నారు. ప్రస్తుతం కాదర్‌ఖాన్ శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాదర్‌ఖాన్ అనారోగ్య పరిస్థితి గురించి వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన కన్నుమూశారంటూ సోషల్ మీడియాలో వదంతులు వ్యాపిస్తున్నాయి.

యాదాద్రిని దర్శించుకున్న గవర్నర్

- పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు
- యాదాద్రి పనులు అద్భుతమని కితాబు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : కుటుంబ సమేతంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని గవర్నర్ నరసింహన్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు గవర్నర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ పునర్ నిర్మాణ పనులను గవర్నర్ పరిశీలంచారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి దీవెనలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. యాదాద్రి ఆలయం మహోన్నతంగా రూపుదిద్దుకుంటోంది. ఆలయ పునర్ నిర్మాణ పనులు చాలా బాగా జరుగుతున్నాయి. మానవ నిర్మిత మహాకట్టడంగా యాదాద్రి ఆలయం చరిత్రలో నిలిచిపోతుంది. గర్భగుడి ఆలయం కూడా చాలా దివ్యంగా రూపుదిద్దుకుంటోందని అన్నారు. యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ నరసింహన్ దంపతులు సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు గవర్నర్ దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ నరసింహన్ కు ఆలయ ఈవో గీతారెడ్డి స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ వెంట యాడా వైఎస్ ఛైర్మన్ కిషన్ రావు, కలెక్టర్ అనితా రామచంద్రన్ తదితరులు ఉన్నారు.

లైన్ క్లీయర్

- మొదటిపేజీ కొనసాగింపు..

నామినేషన్ పరిశీలనకు రోజుకి ముందు ఒకరు చనిపోతే ప్రస్తుతం ఉన్న పిల్లలను లెక్కలోకి తీసుకుని అతని అర్హతలను నిర్ణయిస్తారు. ఇద్దరు పిల్లలు ఉన్న తరువాత భార్య గర్భవతి అయినా పోటీకి అనర్హులు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, స్థానిక సంస్థలలో ఉద్యోగం చేస్తున్న వారు పోటీకి అర్హులు కారు. కానీ తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం-2018 ప్రకారం నామినేషన్ పరిశీలన తేది నాటికి పోటీ చేస్తున్న వారు తమ ఉద్యోగానికి రాజీనామా చేసి అది ఆమోదించిన తరువాత మాత్రమే పోటీకి అర్హులుగా పరిగణించి నామినేషన్ పరిశీలన చేస్తారు. రేషన్ షాప్ డీలర్ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులు అని కోర్టు తీర్పు చెప్పినందున వారు కూడా అర్హులే. అంగన్‌వాడీ వర్కర్లు ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులు కారు. నీటి వినియోగదారుల సంఘం సభ్యులు ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదు. సహకార సంఘాల సభ్యులు పంచాయితీ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హతకలిగిఉంటారు. స్వచ్ఛంద సంస్థల, మత సంబంధ సంస్థల చైర్మన్లు, సభ్యులు ఎన్నికలలో పోటీ చేయరాదు. ఒక వ్యక్తి తెలంగాణపంచాయితీరాజ్ చట్టంప్రకారం గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు. నామినేషన్‌లో అభ్యర్థి సంతకం మర్చి పోతే దానికి తిరస్కరించవచ్చు, ఒక్క సారి నామినేషన్ వేసిన తరువాత మార్పులు చేర్పులకు అవకాశం లేదు. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీలు రూ.1000, ఇతరులు రూ.2000 చెల్లించాలి. అభ్యర్థి ఒక్కసారి నామినేషన్ ఉపసంహరణ తరువాత దానిని రద్దు చేసుకోవాడానికి వీలు లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు జనరల్ సీట్లలో పోటి చేస్తే దరావత్తు సొమ్ములో రాయితీ పొందవచ్చును. వార్డు సభ్యుడి పదవికి ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు నామినేషన్ రుసుం కింద రూ.250, ఇతరులకు రూ. 500, సర్పంచ్ పదవికి పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ.1000, ఇతరులకు రూ.2000 చెల్లించాలి. జనరల్ స్థానాల్లో పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు, వార్డు సభ్యుల పదవి కోసం రూ.250, సర్పంచ్ పదవికి రూ.1000 నామినేషన్ రుసుం చెల్లించాలి.

బ్లాక్ మనీ కేరాఫ్ రియల్ ఎస్టేట్

- మొదటిపేజీ కొనసాగింపు..

ఎఫ్ఆర్‌డిఐ బిల్లు ప్రతిపాదించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో దాచుకున్న డబ్బు పదిలం కాదన్న భయం వలన ఈ కాలంలో ప్రజల డిపాజిట్లు తగ్గాయి. ప్రజలకు బ్యాంకులపై నమ్మకం సన్నగిల్లుతోంది. నరేంద్ర మోడీ సర్కారు పెద్ద నోట్లను రద్దు పర్చి ఏడాదిన్నరవుతున్నా ప్రజలకు నగదు కష్టాలు తొలగకపోగా కరెన్సీ సంక్షోభం మరింతగా ముదరడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఇవేమీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ లెక్కచేయడం లేదు. నగదుకు డిమాండ్ పెరగడానికి రైతులు పంటలను మార్కెట్‌కు తరలించ డమే కారణమని, ఒకేసారి చెల్లింపులు చేయాల్సి రావడంతో అనూహ్యంగా సమస్య తలెత్తిందని ఆర్‌బిఐ ఇస్తున్న వివరణలో ఎంతమాత్రం పసలేదు. ఉగ్రవాదాన్ని నిరోధించడం, అవినీతిని అంతం చేయడం, నల్ల ధనాన్ని అరికట్టడం, నకిలీ కరెన్సీని అడ్డుకోవడం ఇవీ పెద్ద నోట్ల రద్దు లక్ష్యాలని నమ్మ బలికారు. వాస్తవంలో ఆ లక్ష్యాలేవీ నెరవేరకపోగా ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. చిన్న పరిశ్రమలు చితికి పోయాయి. కోట్లాది మంది ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. ఇన్ని వైఫల్యాలు మూటగట్టుకున్నా పెద్ద నోట్ల రద్దు సత్ఫలితాలిచ్చిందని మోడీ, జైట్లీలు ఇంకా తమ వాదనలు వినిపించడం ప్రజలకు విసుగెత్తిస్తోంది. ఇప్పటికీ బ్యాంకులకు చేరిన రద్దయిన నోట్లను లెక్కించలేని స్థితి కొనసాగుతోందంటే ఘోర వైఫల్యం కాక మరోటి కాదు. మోడీ నిర్ణయాల కారణంగా డిజిటల్ లావాదేవీలను పెంచుకున్న మొబైల్ వాలెట్ సంస్థలు, పేటిఎం, మొబిక్విక్, ఫోన్‌పే వంటి సంస్థలకు ఆయాచిత లబ్ధి చేకూరుస్తోంది. ప్రజలు అందుకే తమ నగదు లావాదేవీలను బ్యాంకులతో కన్నా పాత ట్రంకుపెట్టలతో సాగిస్తున్నారు. డబ్బున్న వారు రియల్ రంగంలో పెట్టుబడులతో మరింత లాభాలను పొందుతున్నారు. ఈ రకంగా నల్లడబ్బు విపరతంగా చలామణి అవుతోంది. దీంతో రియల్ రంగంలో పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో సామాన్యులకు ఆవాసం కష్టంగా మారింది. కొనుక్కనే ధరలు అందుబాటులో లేకపోవడం పేద మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారింది.

- అక్రమ సంపాదన మొత్తం 'రియల్'కే : వాస్తవానికి దేశంలోని అక్రమ సంపాదన నూటికి 75 శాతం రియల్ రంగంలోకే పోతుంది. లెక్కా పత్రం లేకుండా ఆర్జించే ఆర్థిక మోసగాళ్ళు.. తమ ఇన్‌వెస్టులను రియల్ రంగంలోకి మలుస్తున్నారు. ప్రభుత్వాలు కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వివరాలు అడగకుండా చార్జీల కోసం ఆలోచిస్తూ.. రిజస్ట్రేషన్‌లు చేసేస్తున్నారు. మార్కెట్ విలువ కంటే తక్కుగా ఉండటంతో భూములు, ఇండ్ల ధరలకు 'బ్లాక్' గా డబ్బును చేతులు మారుస్తున్నారు. ఫలితంగా రోజుకు వందల కోట్లు బ్లాక్ మనీ చేతులు మారుతోంది. ప్రభుత్వంలోని లంచావతారులకు రియల్ రంగం ఒక పెద్ద వరంగా మారింది. బంధువులు, నమ్మకస్తులపై రియల్‌లో పెట్టుబడులు పెట్టించి నల్లడబ్బును విపరీతంగా పోగేస్తున్నారు. నిన్న ఏలూరులో ఒక సాధారణ ప్రభుత్వోద్యోగి కేవలం 10 సంవత్సరాల కాలపు తన ఉద్యోగ జీవితంలో 110 కోట్లకు పైగా ఆస్థులను సంపాదించడం ప్రభుత్వ ఉద్యోగాల్లోని లంచావతారాలు ఏ విధంగా ఉన్నారో ఆర్థం అవుతోంది. కాబట్టి ప్రభుత్వాలు ఈ మేరకు రియల్ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. భూములు కొనుగోలు అమ్మకాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రియల్ రంగంలోని నల్లడబ్బును నియంత్రించాలి. లేకపోతే మోదీలాంటి వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా దేశానికి ఒరిగేది ఏమీ ఉండదు.

విజయం సాధించిన కొత్తగూడెం జట్టు



కొత్తగూడెం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : రెండు రోజులుగా సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం మైదానంలో కొనసాగిన రెండో ఇంటర్ రీజియన్ సింగరేణి ఎగ్గిక్యూటివ్స్ టీ ట్వంటీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోరు ఉత్కంఠభరితంగా సాగింది. తుది పోరులో కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 159 పరుగులు సాధించింది. లక్ష్య ఛేదనలో బ్యాటింగ్ ఆరంభించిన బెల్లంపల్లి రీజియన్ జట్టు 149 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. విజేతగా నిలిచిన జట్టుకు ఎస్.చంద్రశేఖర్ (డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా) టోర్నీ కప్ అందచేశారు. కార్యక్రమంలో ఎస్.శంకర్ (డైరెక్టర్ ఈ అండ్ ఎం), జె.పవిత్రన్‌కుమార్ ఐఆర్ఎస్, సింగరేణి అధికారులు టి.నాగేశ్వర్‌రావు, ఆంథోని రాజా, కె.బసవయ్య, నిరీక్షణ్ రాజ్, జి.శ్రీనివాస్, జి.కృష్ణప్రసాద్, ఎస్.రమేశ్, డి.సుందర్‌రాజ్, ఎంసీ పాస్‌నెట్, వివిధ ఏరియాల అధికారులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



విశాఖ, డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) : ఉత్తర నియోజకవర్గం 37వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయమందు డప్పుకళాకారులూ, చర్మకారులు, ఒంటరిమహిళలు, వృద్దులు, వికలాంగులు, వితంతువులు అర్హులైన ఫెన్షన్ దారులు అందరు వారికీ ఫెన్షన్ రావటానికి కృషి చేసిన 37 వార్డ్ అధ్యక్షులు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావుకి ఘనంగా సన్మానం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం వారు అందజేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఈ సదవకాశాన్ని కల్పిస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారాచంద్రబాబు నాయుడు కి మనం ఎప్పుడు తోడుగా నిలిచి రాబోయే ఎన్నికలలో మరళ తిరిగి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులుగా నారాచంద్ర బాబు నాయుడుని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ 37 వార్డ్ ప్రెసిడెంట్ మోర్త రాజారావు,ఫెన్షన్ దారులు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జెడ్పీటీసీల పర్యటన..



పొరుబంధర్ (విశాఖ), డిసెంబర్ 31(న్యూస్‌పేజ్) : జిల్లా పొరుబంధర్ మండలం, మాధవపూర్ నగర పంచాయతీ సర్పంచ్ దివేశ్ బి కర్గాటియా, ఉప సర్పంచ్ రాజేశ్ బి కర్గాటియా పట్వారీ(పంచాయతీ కార్యదర్శి) ఎమ్.జి.మజితియా18 వార్డు మెంబర్స్ 15072 పాపులేషన్ 2 బ్యాంకు కేంద్ర రాష్ట్ర నిధులు అన్ని కలిపి సుమారు 1,50,00,000 వరకు నిధులు గ్రామ పంచాయతీకి విడుదల అవుతాయి. ఈ గ్రామ పంచాయితీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఉంది. అన్ని ఇళ్ళకి మరుగు దొడ్లు ఉన్నాయి.అదేవిధంగా బహిరంగ మాల విసర్జన లేదు. ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీటిని కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు.పాడి పరిశ్రమను బాగా ఎక్కువగా అభివృద్ధి చేస్తున్నారు. ఇక్కడ రైతులకు ఉచిత విద్యుత్ లేదు కానీ ప్రతి రైతు సంవత్సరానికి రూ.3000/- కడితే అపరిమిత విద్యుత్ ను వ్యవసాయానికి అందిస్తారని సర్పంచ్ వివరించారు.

3న సావిత్రీబాయి పూలే జయంతి

ఆదిబాలాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : జనవరి 3న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను జరుపనున్నారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు జ్ఞానజ్యోతి సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్ని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని అఖిల భారతీయ మాలీ మహాసంఘం, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకమార్ పేట్కులే కోరారు. కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

నేడు తెలంగాణ హైకోర్టు లాంఛన ఏర్పాటు

- హాజరు కానున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్, డిసెంబర31(న్యూస్‌పేజ్) : ఎట్టకేలకు హైకోర్టు విభజన జరగడంతో తెలంగాణ హైకోర్టు ఏర్పాటును మంగళవారం లాంఛనంగా ప్రారంభించ నున్నారు. అలాగే చీఫ్ జస్టిస్ ప్రమాణ స్వీకరాం కూడా జరుగనుంది. హైకోర్టు ప్రాంగణంలో నేడు నిర్వహించనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్నారు. గవర్నర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మరోవైపు హైకోర్టు విభజన నేపథ్యంలో హైకోర్టు భారీగా బదిలీలు, మార్పులు చేసింది. తెలంగాణ, ఏపీలో న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తులను బదిలీ చేసింది. సుమారు వంద మంది న్యాయమూర్తులను బదిలీ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఏ రాష్ట్రానికి చెందిన న్యాయమూర్తులను ఆ రాష్ట్రానికే బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మొత్తం న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తుల విభజన పక్రియ పూర్తయింది.

ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించాలి



అనకాపల్లి (విశాఖ), డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) : విశాఖ రైతు సమాఖ్య అధ్యక్షులు శ్రీ దాడి రత్నాకర్ చెప్పారు. పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా భజన సమ్మేళనం - శోభాయాత్ర సోమవారం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమైన శోభాయాత్ర ను రత్నాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర పట్టణంలో మెయిన్ రోడ్, పరమేశ్వరి పార్క్, దేమునిగుమ్మం మీదుగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం కు చేరుకుంది. అనంతరం నిర్వహించిన మహా భజన సమ్మేళనంలో పలువురు స్వాములు ప్రవచనాలను భక్తులకు వివరించారు. ఈ యాత్రలో రత్నాకర్ భక్తులతోపాటు ఆధ్యంతం ఉత్సాహంగా పాల్గొన్నారు.

పురపాలికల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : ప్లాస్టిక్ రహిత పట్టణాల కోసం ప్రతి ఒక్కరూ ప్రతిన చేయాలని రాష్ట్ర పురపాలకశాఖ సంచాలకులు శ్రీదేవి అభిలషించారు. కొత్త ఏడాది అంతా ప్లాస్టక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు. ప్లాస్టిక్ నిజజీవితంలో మనతో మమేకమైనా దానిని దూరం చేయకుంటే ఎన్నో అనర్థాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ జనపనార సంచులు ఉపయోగించేలా చూడాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్ని పురపాలికలు, నగర పంచాయతీల్లో కొత్త ఏడాది నుంచి ప్లాస్టిక్ కవర్లు, అనవసర కటౌట్లతో పాటు ఫ్లెక్సీల ఏర్పాటును నిషేధిస్తున్నట్లు ఆదేశించారు. పట్టణాల్లో ప్లాస్టిక్ కవర్లు, ఫ్లెక్సీలను పూర్తిగా నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీనిపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీగా అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. ఇప్పటికే పలు మున్సిపాలిటిల్లో వాడకాన్ని తగ్గించగలిగామని అన్నారు. విద్యార్థులు, పుర పాలకమండలి, సిబ్బందితో అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు.

నేడు దేవరకద్ర మార్కెట్‌కు సెలవు

మహబూబ్‌నగర్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : ఆంగ్ల సంవత్సారాది సందర్భంగా దేవరకద్ర మార్కెట్‌కు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. మంగళవారం మార్కెట్‌లో ఎలాంటి లావాదేవీలు ఉండవన్నారు. రైతులు ఇది గమనించి తమ ఉత్పత్తులను తీసుకుని రావద్దన్నారు. బుధవారం యథావిధిగా ఉల్లి, ధాన్యం క్రయ విక్రయాలు కొనసాగు తాయన్నారు. రైతులు సహకరించి సకాలంలో వ్యవసాయ ఉత్పత్తులను విక్రయానికి తీసుకొచ్చి మార్కెట్ అధికారులకు సహకరించాలని కోరారు.

ఘనంగా ముద్దం జన్మదిన వేడుకలు..



ఓల్డ్‌బోయిన్‌పల్లి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పోరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ 53వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి ఎంఎల్ఏ మాధవరం క ృష్ణారావు, డివిజన్ మహిళ అధ్యక్షురాలు ఉదయ రాణి, పలు రాజకీయ నాయకులు,టీఆర్ఎస్ కార్యకర్తలు నియోజక వర్గంలోని మిత్రులు అధిక సంఖ్యలో విచ్చేసి యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మార్చినెల వరకు క్రషింగ్ చెయ్యాలి..

అనకాపల్లి (విశాఖ), డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) :

అనకాపల్లిలో ఆదివారం సాయింత్రం సుమారు 7.30 నిమిషాల సమయంలో సహకార రైతు వేదిక ఆధ్వర్యంలో కనిశెట్టి సురేష్ బాబు అధ్యక్షతన వెంకుపాలెం గ్రామంలో రామాలయం నందు ఆ గ్రామ రైతుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనకాపల్లి వి. వి.రమణ కో-ఆపరేటివ్ చక్కెర కర్మాగార మేనేజింగ్ డైరెక్టర్ సన్యాసినాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది మన అనకాపల్లి షుగర్స్ ఫ్యాక్టరీ గానుగాట జరుగుతుందని. దానికి అవసరమైన అనుమతులు, నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని. చెరుకు కొనుగోలు చేసేమదుకు ప్రభుత్వం5 కోట్ల రూపాయలు కేటాయించిందని, చెరుకు త్రోలిన రైతుకు 14 రోజుల లోపే పేమెంట్ చేస్తామని ట్రాన్స్‌పోర్ట్ నిమిత్తం 150 రుపాయిలు ఇస్తామని రైతులకు వివరించారు.స్పందించిన రైతులు మాకు ట్రాన్స్పోర్టేషన్ చాలా ఎక్కువ అవుతుందని 200 రుపాయిలు ఇవ్వాలని కోరారు. కొంత మంది రైతులు గత ఏడాది మీరు మా చెరుకును తాండవ ఫ్యాక్టరీకి తీసుకు వెళ్ళి మధ్యలోనే అర్ధంతరంగా మూసివేసారని మేము చాలా ఇబ్బందులు పడవలసి వచ్చిందని ఈ ఏడాది మాకు మార్చి నెలాఖరువరకు గానుగాట చెయ్యాలని డిమాండ్ చేసారు అలా చేస్తామని హామీ ఇస్తే చెరుకు త్రోలుతామని స్పష్టం చేసారు. ఎమ్.డి స్పందిస్తూ మీరు చెరుకు అందించగలిగితే మేము ప్రయత్నం చేస్తామని స్పష్టం చేసారు ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ కార్మికులు రమా శంకర్, నూకేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకుడు ఆడారి అప్పారావు మరియు స్థానిక రైతు నాయకులు ఆడారి చిన్న అప్పారావు, ఆడారి రాము, పీలా జగ్గారావు, మళ్ళ సురేష్ తదితర వెంకుపాలెం రైతులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు

ఆనందోత్సాహాలతో కొత్త ఏడాది సాగాలి

మహబూబ్‌నగర్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

జిల్లా ప్రజలు కొత్త సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్ సూచించారు. ముఖ్యంగా యువత జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకారం అందించాలన్నారు. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ అన్నారు. ప్రభుత్వ పథకాలను అందరూ అందిపుచ్చుకుని ముందుకు సాగాలన్నారు. హరితహారంలో వచ్చేయేడు గణనీయమైన ప్రగతికి ప్రజలు తోడ్పాటు అందించాలని కలెక్టర్ కోరారు. బాల్య వివాహాలను నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ రొనాల్డ్ రోస్ అన్నారు. జిల్లాలో ఇప్పటికీ ఇళ్ల వద్ద ప్రసవాలు జరుతున్నాయని, ఇది ఎంతమాత్రం మంచిది కాదని అన్నారు. ప్రతి కాన్పు ఆసుపత్రిలో జరిగేలా చూడాలని సూచించారు. కేజీబీవీల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపట్టాలని, బాలికలకు వసతులు, సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు కావాల్సిన నిత్యావసర సరకులు అందుబాటులో ఉంచాలని, నెలలో 20 అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్ వైజర్స్ తనిఖీ చేయాలని ఆదేశించారు. అభివృద్ధిలో తా ఓ చేయి వేసి ముందుకు సాగుదామని అన్నారు. కొత్త ఏడాది ప్రజలతో కలిసి పని చేస్తామని, సమస్యలు ఉంటే నేరుగా తమతో విన్నవించుకోవాలని ఎస్పీ రమా రాజేశ్వరి అన్నారు. ఇప్పటికే ప్రజల భాగస్వామ్యం పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అధికారుల మాట, పనితీరుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వివరించారు. చిన్న జిల్లాలు కావడంతో పర్యవేక్షణ పెంచేందుకు అకాశం లభించిందన్నారు.పలు ప్రాంతాల్లో 150 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నేరాల నియంత్రణ కోసం ఇవి ఎంతగనో దోహదం చేస్తాయని అన్నారు. ఎఫ్ఐఆర్‌లు కూడా ఆన్‌లైన్ చేస్తున్నామని, ఇప్పటి వరకు 99 శాతం పూర్తి అయిందని చెప్పారు. కేసుల విచారణ వేగంగా జరగడంతో పాటు నేరస్థులకు శిక్షపడే విధంగా పర్యవేక్షణ చేసేందుకు ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో రహదారి భద్రత, ప్రమాదాల నివారణపై కార్యక్రమాలు కొనసాగిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, బాలల రక్షణపై ప్రత్యేక నిఘాతో పాటు అవగాహన కార్యక్రమలు నిర్వహించి, వారికి ఇబ్బంది కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు

అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్

- వరంగా మారనున్న పోలవరం: కాల్వ శ్రీనివాసులు

అనంతపురం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్):

పోలవరంతో ఎపి చరిత్రాత్మక ఘట్టానికి వేదికయ్యిందని మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే కాంక్రీట్ పనుల ప్రారంభంతో ఇక అనుకున్న సమయానికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగలదని అన్నారు. దీంతో రాయలసీమ రూపురేఖలు మారనున్నా యని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక, సమాచార విప్లవానికి నాంది అని సమాచార శాఖామాత్యులు అన్నారు. రాష్ట్రంలోని 13 వేల పంచాయతీల్లో, ప్రతి ఇంటికీ రూ.149కి ఈ సౌకర్యాన్ని అందిస్తామన్నారు. సాంకేతిక రంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సారథ్యంలో రాష్ట్రం అతివేగంగా ముందుకు దూసుకుపోతుందన్నారు. ఓ వైపు రాష్ట్రంలో ఇంతెత్తున అభివృద్ధి పనులు జరుగుతుంటే ఓర్వలేని ప్రతిపక్షనేత జగన్ అన్నింటికీ అడ్డుపడుతున్నారన్నారు. పంచాయతీల్లో ఈ-పాలన, హాజరులో పారదర్శకతకు బయోమెట్రిక్ విధానం బాగున్నాయని జాతీయ బృందం సభ్యులు మంత్రులకు తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా 14వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధిహామీ పథకాలను అనుసంధానించి రాష్ట్రంలో 13 వేల గ్రామపంచాయతీల్లో సీసీ రహదారులు నిర్మాణానికి పూనుకున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. 70 శాతం ప్రభుత్వ నిధులు, 30 శాతం 14వ ఆర్థిక సంఘం లేదా దాతల సహకారంతో పనులు చేస్తున్నామన్నారు. 658 మండలాల ప్రధాన పంచాయతీల్లో వీధిదీపాలను ఎల్ఈడీలుగా మార్చుకోవాలన్నారు. ప్రతి మండలంలో చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కుట్రలకు, మోసాలకు కేరాఫ్ అడ్రస్ బాబు

- టీఆర్ఎస్ నేత గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్గొండ, డిసెంబర్31(న్యూస్‌పేజ్): అధికారం కోసం చంద్రబాబు నాయుడు ఎన్ని అడ్డదారులైనా తొక్కుతారని టీఆర్ ఎస్ నేత గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. కుట్రలకు, మోసాల కు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. కేసీఆర్ చంద్రబాబుపై మాట్లాడిన ప్రతి మాట సరైనదేనన్నారు. ఏపీ మంత్రులు తలా తోక లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హైకోర్టు విభజన చంద్రబాబుకు ఇష్టం లేదు కాబట్టే ఇన్ని రోజులు కోర్టు విభజనకు అడ్డుపడ్డారని ఆరోపించారు. రాజధాని ఏర్పాటు విషయంలో కూడా ఏపీ ప్రజలను చంద్రబాబు మోసం చేస్తు న్నారని చెప్పారు. కులాలను అడ్డుపెట్టు కొని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ఓటమి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు కుట్రలకు మళ్లీ బలి కావొద్దని ఏపీ ప్రజలను గుత్తా కోరారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలన్న చంద్రబాబు కుట్రను ప్రజలు గమనించారని సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ఏపీ, తెలంగాణ మధ్య చిచ్చుకు చంద్రబాబు యత్నిస్తు న్నారని ఆరోపించారు. చంద్రబాబు ముసుగు తీస్తే కనిపించేది బీజేపీ కాదా అని ఆయన ప్రశ్నించారు. ఒక్కో భవనానికి నాలుగుసార్లు శంకుస్థాపన చేయడం చంద్రబాబు ఘనత సాధించారని ఎద్దేవాచేశారు. ప్రతిపక్ష నేత జగన్‌ను ఎదుర్కోలేకే చంద్రబాబు జిమ్మిక్కులు చేస్తున్నారని మండిపడ్డారు. బాబు డ్రామాలను ఏపీ, తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

నేడు కాళేశ్వరం సందర్శనకు సిఎం కెసిఆర్

- రెండు రోజులపాటు సాగనున్న పర్యటన
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హైదరాబాద్, డిసెంబర31 (న్యూస్‌పేజ్) : కోటి ఎకరాలకు సాగునీరు లక్ష్యంగా చేపట్టిన ప్రాజెక్టుల్లో ప్రధానమైన కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తికి సిఎం కెసిర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కొత్త సంవత్సరం తొలి రోజునే నీటి పారుదల ప్రాజెక్టుల బాటపట్టనున్నారు. ఇదే సందర్భంలో తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు పోవాలని సీఎం ఆకాంక్షించారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని సీఎం కేసీఆర్ కోరారు. మరోవైపు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి నీరందించాలని భావిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేటినుంచి రెండు రోజులపాటు ఈ ప్రాజెక్ట్ పనులను పరిశీలించనున్నారు. స్వయంగా పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకోబోతున్నారు. అందుకే కాళేశ్వరం పనుల పరిశీనలతో భాగంగా జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పర్యటించ నున్నారు. రెండు రోజుల పాటు పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులతో పాటు ఎస్సారెస్పీ పునర్జీవ పథకం పనులను పరిశీలిస్తారు. మంగళవారం ఉదయం బేగంపేట నుంచి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డకు చేరుకుంటారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలతో పాటు పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల బ్యారేజీ, అన్నారం పంప్‌హౌస్ పనులు పరిశీలించి, రాత్రి కరీంనగర్ చేరుకొని ఉత్తర తెలంగాణ భవన్‌లో బస చేస్తారు. మరుసటి రోజు బుధవారం ఎస్సారెస్పీ పునర్జీవ పథకంలో భాగంగా జగిత్యాల జిల్లాలోని రాజేశ్వర్ రావుపేట, రాంపూర్‌లోని పంప్‌హౌస్ నిర్మాణాలను పరిశీలించి తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు రోజుల పర్యటన ఖరారు కావడంతో పోలీసులు, కలెక్టర్లు అప్రమత్తమయ్యారు. భారీ బందోబస్తుతో పాటు ఎక్కడా ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకం, పాలమూరు- రంగారెడ్డి, డిండి, సీతారామ ప్రాజెక్టు నిర్మాణాల పురోగతిపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించింది. దీనిలో భాగంగానే సీఎం స్వయంగా నిర్మాణాలను పరిశీలించాలని భావిస్తున్నారు. రెండు దశల్లో సాగనున్న ఈ పర్యటనలో మొదట జనవరి ఒకటి, రెండు తేదీల్లో షెడ్యూలు ఖరారైంది. తొలుత కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై నిశితంగా దృష్టిసారించనున్నారు. రెండో దశలో కొండపోచమ్మసాగర్, పాలమూరు - డిండి, సీతారామ ప్రాజెక్టులు సందర్శిస్తారు. వీటి తేదీలు ఖరారు కావాల్సి ఉంది. రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలుత ఆయన ప్రాజెక్టులపైనే సమీక్ష నిర్వహించారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తమ తొలి ప్రాధాన్యం ప్రాజెక్టులే అనే సంకేతాలి చ్చారు. ఈ ఏడాదే కాళేశ్వరం ప్రాజెక్టు కింద సాగునీటిని ఇవ్వాలని నిర్ణయించిన దృష్ట్యా పనుల్లో మరింత వేగం పెంచాలనేది కెసిఆర్ లక్ష్యంగా ఉంది. కొన్ని చోట్ల నిర్మాణాల పురోగతిలో జాప్యం చోటుచేసుకుంటోందని, తానే స్వయంగా పరిశీలిస్తానంటూ గత సమీక్షలో పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే సీఎం క్షేత్రస్థాయి పర్యటనకు ముహూర్తం ఖరారైంది. మరోవైపు తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల బృందంకూడా సీఎంకు సహకారం అందించనుంది. ప్రాజెక్టుల నిర్మాణాలు, పురోగతికి తీసుకోవాల్సిన చర్యలపై వారు పరిశీలించి సీఎంకు నివేదిక అందజేస్తారు. విశ్రాంత చీఫ్ ఇంజినీర్ శ్యాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల బృందం సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించి సీఎంకు పురోగతిని వివరించనుంది. ఒకటో తేదీన పాలమూరు-రంగారెడ్డి, డిండి, రెండోతేదీన సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. విశ్రాంత ఇంజినీర్ల నివేదికల ఆధారంగా సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలనలు పూర్తి చేస్తారు.క్షేత్రస్థాయిలో ప్రాజెక్టు నిర్మాణ పనుల పరిశీలన పూర్తి చేసిన తర్వాత 3 లేదా 4 తేదీల్లో ప్రగతిభవన్‌లో ప్రాజెక్టుల ఇంజినీర్లతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. అంతేగాకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మిడ్ మానేరు నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు నిర్మిస్తున్న పనులను రెండోదశ ప్రాజెక్టుల సందర్శనలో సీఎం పరిశీలించనున్నారు. అప్పుడే పాలమూరు- డిండి, సీతారామ ప్రాజెక్టులను కూడా సందర్శిస్తారు. ఈ పర్యటనకు సంబంధించి తేదీలు ఖరారు కావాల్సి ఉంది.ఉదయం 11.30కి హైకోర్టు నుంచి బయలుదేర నున్న సీఎం మధ్యాహ్నం ఒంటిగంటకు మేడిగడ్డ బ్యారేజీ చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు కన్నేపల్లి పంపుహౌజ్‌కు చేరుకుని పనుల పురోగతిని సమీక్షిస్తారు. అక్కడే భోజనం చేస్తారు. అక్కడి నుంచి 3.15 గంటలకు అన్నారం బ్యారేజి పనుల పరిశీలన, 3.45 గంటలకు సుందిళ్ల బ్యారేజీ, 4.15 గంటలకు గోలివాడ పంపు హౌజ్‌లను చూస్తారు. అక్కడి నుంచి 4.45 గంటలకు బయలుదేరి సాయంత్రం 5 గంటలకు తీగలగుట్టపల్లికి చేరుకుని బస చేస్తారు. పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని మూడు బ్యారేజీలు, నాలుగు పంపుహౌజుల నిర్మాణాలను ముఖ్యమంత్రి పరిశీలించనున్నారు. దాదాపు 26 గంటలపాటు సీఎం పర్యటన సాగనుంది.

టిడిపికి తిరుగు లేదు : సోమిరెడ్డి

నెల్లూరు, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : తెలుగుదేశంపార్టీకి తిరుగులేదని, ప్రజల అండదండలే తమకు శ్రీరామరక్ష అని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంచి కార్యాక్రమాలు, అభివృద్ది చేస్తున్నంద వరకు తమకు ఢోకా లేదన్నారు. ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో వైకాపా పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని ఆ పార్టీ నుంచి ఒకటి రెండు శాతం ఓటుబ్యాంకు కాంగ్రెస్‌కు మళ్లుతోందని, అయినా కాంగ్రెస్ పుంజుకునే స్థితిలో లేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ అజెండాగా జన్మభూమి నిర్వహిస్తూ వస్తున్నామని స్పష్టం చేశారు. పార్టీ నేతలు, జన్మభూమి కమిటీలు సమన్వయంగా పనిచేయాలని.. ఇబ్బందులు తలెత్తితే ఉపేక్షించేది లేదన్నారు. రాష్ట్రంలో తెదేపాకు తిరుగులేదని వచ్చే ఎన్నికల్లో కనీస పోటీ కూడా ఉండబోదని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టిసీమతో నీరిచ్చి తమ పంటలను కాపాడినందుకు రైతులు కృతజ్ఞతగా ఉన్నారని అన్నారు. పోలవరంను పూర్తిచేసి ఏపీని సస్యశ్యామలం చేస్తానన్నారు. పోలవరం పూర్తయ్యేలోపు కృష్ణా డెల్టాను ఆదుకోవాలని పట్టిసీమ ప్రాజెక్టును నిర్మించామని చెప్పారు. పట్టిసీమ, పోలవరం, రాజధాని నిర్మాణంపై కొందరు నాయకులు అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. వైసీపీ అన్నింటినీ అడ్డుకోవాలని చూసిందని, అయినా సరే అనుకున్న పనులు పూర్తిచేస్తామన్నారు.

ఏనుగుల దాడిలో వ్యక్తి మృతి

రాంచీ, డిసెంబర్31 : జార్ఖండ్‌లోని సోనాహాతూలో రాత్రి వేళ రెండు ఏనుగులు స్వైర విహారం చేశాయి. వీటి దాడిలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వాటిని అడవుల్లోకి తరిమి కొట్టే చర్యలు తీసుకున్నారు. అలాగే సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ నష్టపరిహారం కింద రూ. 50 వేలు అందించారు. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడిని జగ్మోహన్ సింగ్ ముండా(58)గా గుర్తించారు. గ్రామంలోకి చొరబడిన రెండు ఏనుగులు అలజడి సృష్టించాయి. ఘటన సమయంలో జగ్మోహన్ రోడ్డు సమీపంలో ఉన్నాడు. ఈ సమయంలోనే ఆ రెండు ఏనుగులు అతనిని మట్టుబెట్టాయి.

స ం పా ద కీ య ం


బాబు, కేసీఆర్‌లలో ఎవరిది పైచేయి కానుంది!

వ ం దే మా త ర ం



కందికొండ రాజ్‌కుమార్
చీఫ్ ఎడిటర్
ఫోన్ : 9392933338

రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమే అయినా గిల్లికజ్జాలు మంచివి కాదు. నేతల్లో హుందాతనం రావాలి. ఫెడరల్ ఫ్రంట్ వైపు అడుగులు వేస్తున్న సిఎం కెసిఆర్ మరోమారు తన కార్యచరణ కోసం ఒడిషాతో పర్యటన మొదలు పెట్టి ఢిల్లీతో ముగించారు. ఈ దశలో ఎపి సిఎం చంద్రబాబు అనవసరంగా ఆయన పర్యటనపై విమర్శలు చేశారు. దీనిపై మంటగా ఉన్న కెసిఆర్ మీడియా సమావేశంలో చంద్రబాబును కడిగి పారేశారు. డర్టీ పొలిటీషియన్ అంటూ పెద్ద పెద్ద పదాలతో పదునైన విమర్శలు చేశారు. నిజానికి కెసిఆర్ రాజకీయాల్లో చంద్రబాబు అనవసరంగా వేలుపెట్టారు. అలాగే హైకోర్టు విభజనపైనా రాజకీయం చేశారు. ఐదేళ్లు గడుస్తున్నా ఇంకా దానిపై నిర్ణయం తీసుకోకుండా రాజకీయాం చేస్తూ వచ్చారు. ఎన్‌డిఎలో భాగాస్వామిగా ఉన్న కాలంలో హైకోర్టు విభజనకు బాబు అడ్డుపడుతున్నారని బిజెపి నేతలు బహిరంగంగానే ప్రకటించారు. ఈ దశలో కెసిఆర్ ఫెడరల్ ఫ్రంట్‌పైనా, హైకోర్టు విభజనపైనా బాబు చేసిన విమర్శలు సహజంగానే కెసిఆర్‌కు చిర్రెత్తించాయి. అందుకే ఆయన తనదైన శైలిలో విమర్శించారు. హుందా రాజకీయాల గురించి మాట్లాడుతున్న చంద్రబాబు తానూ హుందాగా విమర్శల జోలికి వెళ్లకుండా ఉంటే ఈ ప్రతివిమర్శల అసవరం వచ్చేది కాదు. కెసిఆర్ ఫెడరల్ ఫ్రంట్ ఆలోచన వేరు... చంద్రబాబు రాజకీయాలు వేరు. ఇద్దరి దారి వేరు. అందువల్ల పొసగనప్పుడు విమర్శలకు ప్రతివిమర్శలు ఉంటాయని గుర్తుంచుకోవాలి. జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపాలనుకుంటున్న సిఎం కెసిఆర్ పంచాయితీ మొదలు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయంగా దిశానిర్దేశం చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొత్త సంవత్సరంలో ఆయన తీసుకోబోయే నిర్ణయాలు కీలకం కానున్నాయి. ఎన్నికల ముందు ఎలా ఉండాలన్నది వ్యూహాత్మకంగా సాగుతున్నారు. వచ్చే మేలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. 16 ఎంపి సీట్లు కైవసం చేసుకోవడం ద్వారా అవసరమైతే కీలక భూమిక పోషించాలన్న ఆలోచనలో ఉన్నారు. చంద్రబాబు కూడా అలాంటి ఆలోనతోనే ఉన్నారు. అయితే కెసిఆర్ ఆలోచన తప్పన్న రీతిలో బాబు మాట్లాడడం వల్లనే రచ్చ జరిగిందని గుర్తుంచుకోవాలి. ఇక పోతే ఇప్పటికే అనేకానేక కార్యక్రమాలను ప్రకటించి ముందుకు తీసుకుని వెళుతున్న కెసిఆర్ విపక్షాలను ఎండగట్టడానికి వెనకాడడం లేదు. ప్రత్యేక తెలంగాణలో చేప్టటిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, తాను అనుసరించిన అభివృద్ధి మోడల్ దేశానికి అవసరమని భావిస్తున్నారు. మరోవైపు రాజకీయంగా మరో కొత్త అడుగు వేయబోతున్న తరుణంలో దీనిపై సహజంగానే చర్చకు అవకాశం ఉంది. రాజకీయలపై చర్చించడం ద్వారా ఎందుకు ఫెడరల్ ఫ్రంట్ వైపు ఆలోచన చేయాల్సి వచ్చిందో సిఎం కెసిఆర్ మరింత లోతుగా చర్చించనున్నారు. లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణలోని 17 స్థానాలలో మజ్లిస్‌కు ఒకటి పోగా మిగతా 16 స్థానాలను సొంతం చేసుకోవడంపై కేసీఆర్ దృష్టి పెట్టారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పాటులో తన మద్దతు కీలకం అవుతుందన్నది కేసీఆర్ ఆలోచనగా ఉంది. చంద్రబాబును ప్రత్యర్థిగా పరిగణిస్తున్న కేసీఆర్, జగన్మోహన్ రెడ్డిని మిత్రుడిగా ప్రకటించడంలో ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. ముగ్గురు మోడీలు ఒక్కటయ్యారని బాబు అను కుంటే చేసేదేమీ లేదు. రాజకీయాల్లో ప్రత్యర్థలను దెబ్బతీయడానికి ఎవరైనా ఒక్కటవుతారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను దెబ్బతీయడానికి కూటమి కట్టినా సఫలం కాలేదు. మోడీని వ్యతి రేకిస్తున్న చంద్రబాబుకు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడటం అవసరం. కాంగ్రెస్ లేని ప్రభుత్వం ఏర్పడటం కేసీఆర్‌కు అవసరం. ఏపీ అసెంబ్లీ ఎన్నికలలో చంద్రబాబును దెబ్బకొట్టగలిగితే కేంద్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా తనకు ఇబ్బంది ఉండదని కేసీఆర్ భావనగా ఉండవచ్చు. చంద్రబాబుపై ప్రతీకారం తీర్చుకోవడమే కాకుండా వర్తమాన రాజకీయాలలో తనదే పైచేయి కావాలని కేసీఆర్ భావిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ స్థాయిలో కూటముల ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలలో ఎవరు విజయం సాధిస్తారన్నది సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత తెలుస్తుంది. జాతీయ రాజకీయాలలో ఎవరు కీలక పాత్ర పోషించ బోతున్నారన్నది కూడా అప్పుడే తేలుతుంది. కేసీఆర్ ఇప్పుడు ఇంట గెలిచారు కనుక రచ్చ గెలవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. చంద్రబాబునాయుడు పరిస్థితి భిన్నమైనది. ఆయన ముందుగా శాసన సభ ఎన్నికలలో గెలిచి మళ్లీ అధికారం చేపట్టగలిగినప్పుడే జాతీయ రాజకీయాలలో ఆయనకు పాత్ర ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలతో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటుకు కేసీఆర్ చేస్తున్న ప్రయత్నాలు ఫలప్రదం కాకూడదన్నది కూడా చంద్రబాబు వ్యూహంగా ఉన్నది. ఎన్నికల తర్వాత కేంద్రంలో ప్రభుత్వం మారే పరిస్థితి తలెత్తితే ప్రాంతీయ పార్టీల మద్దతు కీలకం అవుతుంది. ప్రాంతీయ పార్టీలన్నీ తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాయి గనుక జాతీయ రాజకీయాలలో అందరినీ ఒక తాటిపైకి తీసుకురావడం ఆషామాషీ వ్యవహారం కాదు. మొత్తంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంలో తమకు అనుకూలమైన ప్రభుత్వం ఉండాలని ప్రాంతీయ పార్టీలు కోరుకోవడంలో తప్పులేదు. అందుకు ఎవరి వ్యూహాలు వారివి. అలాగే రాజకీయాల్లో హుందాతనం కూడా ముఖ్యమే. అనవసర విమర్శలకు పోకుండా ఉంటే రాజకీయంగా కూడామంచిదే.





2018లో అద్భుతంగా పనిచేశాం

– ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి, డిసెంబర్31(న్యూస్‌పేజ్) : 2018 సంవత్సరంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించామని, ప్రజలకు మరింత విస్తృతంగా ప్రభుత్వ సేవలు అందించామని, రాబోయే 2019లో అంతా మనకే అనుకూలంగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నీరు–ప్రగతి పురోగతిపై సీఎం చంద్రబాబు కలెక్టర్లు, ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాదిలో అద్భుతంగా పనిచేశామని, అన్నిశాఖల్లో పురోగతి సాధించామన్నారు. ప్రతిఒక్కరికి సదుపాయాలు కల్పించామని, ఇబ్బందులను తొలగించామని అన్నారు. 2018లో చేసిన కృషి ఫలితాలు 2019లో వస్తాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. తొలి ఆరు నెలల్లోనే 11.5శాతం వృద్ధి సాధించామన్నారు. ఈ ఏడాది వివిధ రంగాలలో 675పైగా అవార్డులు సాధించామన్నారు. కృషి కల్యాణ యోజనలో మన మూడు జిల్లాలు దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచాయని అన్నారు. విజయనగరం, విశాఖ, కడప ఈ ఘనత సాధించాయని చంద్రబాబు తెలిపారు. ముందుచూపు, నూతన ఆవిష్కరణలు, జవాబుదారీతనంలో డిజిటలైజేషన్, ఉబరైజేషన్, కన్వర్జెన్స్, టెక్నాలజీలో ట్రాన్స్ ఫర్మేషన్‌తోనే ఇన్ని అవార్డులు సాధించామని సీఎం వివరించారు. తాను బృంద నాయకుడిని, ఘనత బృందానికే చెందుతుందన్నారు. తిరుగులేని శక్తిగా ఏపీ రూపొందాలని, ప్రపంచం ఏపీ వైపే చూడాలని, ఆమేరకు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. విశాఖలో మెడ్ టెక్ జోన్ దేశానికే తలమానికమని చెప్పారు. 5వేల మంది కౌలు రైతులకు పంటరుణాలు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించామన్నారు. రాష్ట్రంలో కౌలు రైతులు పెట్టుబడికి ఇబ్బంది లేకుండా చేశామని, పంటబీమా రాష్ట్ర ప్రభుత్వ వాటా వెంటనే విడుదల చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. కేంద్రం వాటా విడుదల చేసేలా ఒత్తిడి తేవాలని, రబీలో వ్యవసాయంలో వృద్ధి మరింత పెరగాలని చంద్రబాబు అన్నారు.

చేగుర్‌లో వాలీబాల్ పోటీలు..

నందిగామ (షాద్‌నగర్) డిసెంబర్31(న్యూస్‌పేజ్):



రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్ టోర్నమెంట్ సూర్య డౌన్లోడ్ మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించరు. విజేతలకు ఉమ్మడి కొత్తూర్ మండలం ఎంపీపీ శివశంకర్ గౌడ్ చేతుల మీద మొదటి బహుమతి షాద్ నగర్ కి అందజేశారు, రెండవ బహుమతి వికారాబాద్ కి బహుమతుల అందజేరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శివశంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఒరిగానేజర్ ప్రశాంత్ గౌడ్, వంశీ, విజయ్ గౌడ్, దేవేందర్ గౌడ్, షామీర్, రాయుడు, వెంకట్ చారి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభలో ప్రతిపక్షాలన్నీ పోరాడాలి

– ముస్లీంలలో అభద్రత దేశ సమగ్రతకే మంచిది కాదు
– రాహుల్, మమతతో మాట్లాడా
– ఎంపీల టెలీకాన్ఫరెన్స్‌లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

ట్రిపుల్ తలాక్ విషయంలో రాజ్యసభలో ప్రతిపక్షాలన్నీ ఏకోన్ముఖంగా పోరాడాలని టీడీపీ ఎంపీలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ట్రిపుల్ తలాక్‌పై టీడీపీ ఎంపీలతో చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ట్రిపుల్ తలాక్‌పై రాజ్యసభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిం చారు. ట్రిపుల్ తలాక్‌పై ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ మమతా బెనర్జీతో మాట్లాడానని చెప్పారు. ముస్లింలపై వేధింపులను అడ్డుకోవాలని కోరానని, సంఘీభావం తెలిపారని వెల్లడించారు. రాజ్యసభలో ప్రతిపక్షాలన్నీ ఏకోన్ముఖంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ ముస్లిం వ్యతిరేక పోకడలను అడ్డుకోవాలని కోరారు. రాజ్యసభలో అన్ని పార్టీలను సమ న్వయం చేసుకోవాలని, ట్రిపుల్ తలాక్ చట్టాన్ని బలవంతంగా రుద్దడం లౌకిక వాదానికే ముప్పు ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భద్రతకు, దేశ సమగ్రతకే ప్రమాద మన్నారు. దేశంలో అందరికీ ఒకే చట్టం ఉండాలని, ముస్లింలను వేధింపులకు గురిచేయొద్దని చంద్రబాబు వ్యాఖ్యానిం చారు. ముస్లింలలో అభదత్ర దేశ సమగ్రతకే మంచిది కాదని, దేశ భవిష్యత్తు ను దెబ్బతీసేలా కేంద్రం చర్యలు ఉండరాదన్నారు. ఏ మాత్రం పొరపాటు చేసినా దేశం మొత్తం నష్టపోతుందని, భారత లౌకికవాదం గొప్పతనాన్ని నిలబెట్టాలని చంద్రబాబు అన్నారు. నాన్ బీజేపీ పార్టీలన్నీ ఏకమై ముస్లిం మైనారిటీల హక్కులను కాపాడాలని, ముస్లింల హక్కుల కోసం టీడీపీ ఎంపీలు పార్లమెంటులో పోరాడాలని తెలుగుదేశం గొంతును బలంగా వినిపించాలని చంద్రబాబు ఎంపీలకు సూచించారు.

గూడూర్‌లో అయ్యప్ప స్వామి ఊరేగింపు



షాద్ నగర్ ప్రతినిధి, డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) : రంగారెడ్డి జిల్లా, కోత్తూరు మండలంలో గల గూడూరు గ్రామంలో అఖిల భారత అయ్యప్ప స్వాముల దీక్ష ప్రచార యువ జాతీయ కన్వీనర్ బొక్క కృష్ణ చైతన్య శ్రీకాంత్ గుప్తా గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ జరిపారు. ఈ మహా పడిపూజలో భాగంగా గ్రామంలోని జ్యోతి లతో స్వామివారి ఊరేగింపు ను ఏర్పాటు చేశారు ఈ ఊరేగింపులో బొక్క కృష్ణచైతన్య గురుస్వామి మాట్లాడుతూ కేరళలో సాంప్రదాయం ప్రకారం మహిళలను దేవాలయంలోకి అనుమతించరాదాని మహిళలకు వయసును బట్టి గుడిలోకి 60 సంవత్సరాల పైగా ఉన్నవారిని అనుమతి కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడూరు మాజీ సర్పంచి రాందాస్ నాయక్, యాదగిరి, రాఘవేందర్ గౌడ్, మల్లేష్, బి.మల్లేష్, రాజేష్, దయానంద్ గుప్తా, రాజు, శ్రీకాంత్ గౌడ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్ల పంపిణీ



దరిశి (ప్రకాశం), డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) : దరిశి కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయి బాబా వృద్ధాశ్రమం లో పోట్టి శ్రీరాములు విద్యా సంస్థలు లోని శ్రీ కృష్ణ దేవరాయ డి.ఎడ్ కళాశాల విద్యార్థులు నూతన సంవత్సరమును పురస్కరించుకోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు విద్యార్ధిని విద్యార్థులు పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు. దీనికి కళాశాల కరస్పాడెంట్ డాక్టర్ పెద్దిరాజు విద్యార్థిని, విద్యార్థులును అభినందించారు. నిర్వహకులు కూడా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, నజియ, హసీనా, ధరణి, మునీషా, శ్రావణి, కాశయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల అన్నదానం..

షాద్‌నగర్ ప్రతినిది డిసెంబర్ 31(న్యూస్‌పేజ్) :



రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప భక్త కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు అన్నదాన ప్రభు తుమ్మలూర్ గ్రామానికి చెందిన ఎమ్. మాధవి రవీందర్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూర్ మాజీ ఉపాసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాదారం నరసింహ గౌడ్, దాసరి నరసింహ, శేఖర్ గౌడ్, గోపి, చాకలి నర్సింహ, నాగరాజు చారి, విష్ణుమూర్తి, దాసరి శ్రీనివాస్, కనకరెడ్డి, నీలం శ్రీను, కొత్తూరు ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మాదారం గణేష్ గౌడ్, మల్లేష్, బండి కృష్ణ, యాదగిరి చారి, వెంకటేష్ గుప్తా, పేపర్ యాదయ్య గౌడ్, బాల్రాజ్ చారి, వెంకటేష్ గౌడ్, విఠల్ చారి, అయ్యప్పస్వామి సేవా సమితి కమీటీ సభ్యులు పాల్గొన్నారు.

నాల్గోసారి ప్రధానిగా హసీనా

– బంగ్లా ఎన్నికల్లో అవామిలీగ్ కూటమి ఘన విజయం
– 287 స్థానాల్లో విజయదుందుభి

ఢాకా, డిసెంబర్31 : బంగ్లాదేశ్ పార్లమెంట్‌ను అవామీ లీగ్ గెలుచుకుంది. దీంతో ప్రధాని షేక్ హసీనా .. హ్యాట్రిక్ కొట్టేశారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో మూడో వంతు మెజారిటీతో అవామీ కూటమి జయ కేతనం ఎగురవేసింది. దీంతో బంగ్లా దేశ చరిత్రలో ఓ ప్రధాని మూడోసారి ఎంపిక కావడం ఇదే మొదటిసారి. 2008లోనూ అవామీ పార్టీ మూడో వంతు మెజారిటీ సాధించింది. అవామీ విక్టరీతో ఖలీదాకు చెందిన బీఎన్‌పీ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ప్రధాని షేక్ హసీనా పార్టీ మొత్తం 299 స్థానాల్లో అవామీ లీగ్ కూటమి 287 చోట్ల జయభేరీ మోగించింది. దీంతో హసీనా రికార్డు స్థాయిలో నాలుగోసారి ప్రధాని పీఠాన్ని దక్కించుకున్నారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్‌లో మొత్తం 300 నియోజకవర్గాలుండగా.. అభ్యర్థి మరణంతో ఒక స్థానంలో ఎన్నిక వాయిదా పడింది. దీంతో 299 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఫలితాల్లో అధికార అవామీ లీగ్ పార్టీ 267 చోట్ల జయకేతనం ఎగురవేసింది. అవామీ లీగ్ కూటమి పార్టీ అయిన జాతీయ పార్టీ 20చోట్ల గెలుపొందింది. కాగా.. ప్రతిపక్ష నేషనల్ యూనిటీ పార్టీ(ఎన్‌యూఎఫ్) కూటమి కేవలం 8 స్థానాలకే పరిమితమైంది. గోపాల్ గంజ్ స్థానం నుంచి పోటీ చేసిన ప్రధాని షేక్ హసీనాకు 2,29,539 ఓట్లు వచ్చాయి. ఆమె ప్రత్యర్థి బీఎన్‌పీ అభ్యర్థికి కేవలం 123 సీట్లు మాత్రమే రావడం గమనార్హం. ఇదిలా ఉంటే ఎన్నికల ఫలితాలను ప్రతిపక్ష ఎన్‌యూఎఫ్ కూటమి తిరస్కరించింది. 'ఈ ఫలితాలను మేం అంగీకరించట్లేదని, తటస్థమైన ఆపద్ధర్మ ప్రభుత్వం నేతృత్వంలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్‌యూఎఫ్ కన్వీనర్ కమల్ హొస్సైన్ డిమాండ్ చేశారు. దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవకతవకలు జరిగాయని కమల్ ఆరోపించారు. ఆదివారం బంగ్లాదేశ్ వ్యాప్తంగా సాధారణ ఎన్నికలు జరిగాయి. పోలింగ్‌లో పలు చోట్ల హింస చెలరేగింది. ఈ ఘర్షణల్లో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎక్కువ మంది అధికార పార్టీ కార్యకర్తలే ఉన్నారు. ఇదిలా ఉంటే మరోసారి ప్రధాని పీఠాన్ని అదిరోహించనున్న హసీనాకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు.

– ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన క్రికెటర్..

బంగ్లాదేశ్ వన్డే క్రికెట్ టీమ్ కెప్టెన్ మష్రఫె మొర్తజా ఆ దేశ ఎన్నికల్లో విజయం సాధించాడు. నరెయిల్ -2 నియోజకవర్గం నుంచి అధికార పార్టీ ఆవామీ లీగ్ తరఫున పోటీ చేసిన మొర్తజా భారీ మెజార్టీతో గెలవడం విశేషం. మష్రఫెకు 274418 ఓట్లు రాగా.. సమీప ప్రత్యర్థికి కేవలం 8006 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ సందర్భంగా మొర్తజా మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలుపొందటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తనను ఎన్నుకున్న ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తానని చెప్పారు.

ఉచితంగా త్రై స్కూటర్లు పంపిణీ

యర్రగొండపాలెం (ప్రకాశం), డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :



ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల సహాయ సంస్థ వారి సౌజన్యంతో ప్రకాశం జిల్లాలోని 85 మంది దివ్యాంగులకు ఉచితంగా మోటర్తైజ్డ్ త్రై స్కూటర్లు పంపిణీ చేసినట్లుగా జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు గుమ్మ రాజయ్య సోమవారం నాడు పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించడ మ్తైన్నాది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొనే పలు రకాల సమస్యలపై స్పందించి ప్రకాశంజిల్లా లోని 85 మంది దివ్యాంగులకు త్రై మోటార్ స్కూటర్లను మంజూరు చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుకు, జిల్లా వికలాంగులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.సింగయ్యకు, జిల్లా కలెక్టర్ వినయ్ చంద్‌కు దివ్యంగుల సంక్షేమ సంఘం తరుపున గుమ్మ రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిధిలో నడకకు ఇబ్బందులు ఎదురుకుంటున్న మిగిలిన దివ్యాంగులు సూచనల కొరకై ఈ క్రింది ఫోన్ నెంబర్ 9502053387 ను సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు.

వేములవాడకు పోటెత్తిన భక్తజనం

వేములవాడ, డిసెంబర్31 (న్యూస్‌పపేజ్) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.సోమవారం కావడంతో పాటు సంవత్సరం చివరి సోమవారం కూడా తోడవ్వడంతో భక్తులు భారీగా తరలి వచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లో వేచి ఉన్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో స్వామివారి దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయాధికారులు ఆర్జిత సేవలను నిలిపివేసి, శీఘ్ర దర్శనాన్ని అమలు చేశారు. భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించారు. ఉదయమే ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కోడె మొక్కులు తీర్చుకున్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

– కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ

కొత్తగూడెం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : గ్రీవెన్స్‌డేలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు విజ్ఞప్తులను స్వీకరించారు. కొన్ని విజ్ఞప్తులను నేరుగా అధికారులకు ఇచ్చి వెంటనే సమాధానం ఇవ్వాలని ఆదేశించామన్నారు. కలెక్టర్ స్వీకరించిన విజ్ఞప్తులలో కొన్ని ఇలా ఉన్నాయి. కరకగూడెం మండలం అనంతరంకు చెందిన బొండ్ల ప్రభాకర్, అత్తే నాగరాజులు తమ దరఖాస్తును అందిస్తూ తమ గ్రామం మండల కేంద్రానికి 12 కిలో మీటర్ల దూరంలో ఉన్నందున మీ సేవ సర్వీస్ సెంటర్‌కు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, స్థానికంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. మణుగూరు మండలానికి చెందిన పెద్ది రెడ్డి విజయలక్ష్మి తనకు సర్వేనెంబర్ 656లోని 39 కుంటల భూమిని తమ తల్లిదండ్రులు పసుపు కుంకుమ క్రింద ఇచ్చారని, అట్టి సాగు భూమి భద్రాద్రి పవర్‌ప్లాంట్ కింద పోయిందని, న్యాయం చేకూర్చాల్సిందిగా ప్రాదేయపడింది. ఉంగరాల విజయలక్ష్మి తన దరఖాస్తును అందిస్తూ తమకు బిసి కార్పోరేషన్ రుణాన్ని మంజూరు చేయాలని కోరింది. కళ్యాణలక్ష్మి మంజూరు చేయాలని మరి కొంత మంది లబ్ధిదారులు దరఖాస్తులు అందజేశారు. ఈ గ్రీవెన్స్‌డేలో జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, సహాయ కలెక్టర్ ఇలా త్రిపాటి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జగత్‌కుమార్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

హోటల్‌లో సిలిండర్ లీక్

– అగ్నిప్రమాదంలో ఒకరికి గాయాలు

విజయవాడ, డిసెంబర్31 (న్యూస్‌పపేజ్) :

విజయజవాడ ఎంజీ రోడ్డులో ఉన్న ప్రభ ఇన్ రెస్ట్ హౌస్ లాడ్జిలో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. సోమవారం చోటుచేసుకున్న ఈ ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లాడ్జి మేనేజర్ ప్రవీణ్ కుమార్ మధ్యాహ్నం 12 గంటల సమయంలో గ్యాస్ సిలిండర్ మార్చుతుండగా గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు ప్రవీణ్‌కుమార్ గౌడ్‌కు తగలడంతో తీవ్రగాయాలయ్యాయి. ప్రమాద సమయంలో వంట గదిలో ఉన్న సిబ్బంది చుట్టూ పొగ అలముకోవడంతో అప్రమత్తమై పక్కనున్న మరో భవనంలోకి దూకేయడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని చర్యలు చేపట్టారు. అగ్నిమాపక వాహనం ఘటనా స్థలికి చేరుకోవడానికి ఆ వీధి ఇరుకుగా ఉండడంతో సిబ్బంది పైపుల ద్వారా నీళ్లు చల్లుతూ మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న ట్రక్కు : తల్లీకూతుళ్ల మృతి

రాయ్‌పూర్, డిసెంబర్31 : ఛత్తీస్‌గఢ్‌లోని లోహరా ప్రాంతంలో బైక్‌పై వెళుతున్న తల్లీకుమార్తెలను ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో తల్లీకుమార్తెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనను చూసిన స్థానికులు ఆగ్రహంతో ఆ ట్రక్కుకు నిప్పంటించారు. సమచార మందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన యువకుడిని ఆసుపత్రికి తరలించారు. తరువాత స్థానికుల ఆందోళనను అదుపులోకి తెచ్చారు. మీడియాకు అందిన సమాచారం ప్రకారం ఒక ట్రక్కు లోడ్‌తో రాయపూర్ వెళుతోంది. తాల్పూర్ గ్రామం సమీపంలోకి రాగానే అది ఒక బైక్‌ను ఢీకొంది. దీంతో ఆ బైక్‌పైనున్న తల్లీ కుమార్తెలు అక్కడికక్కడే మృతి చెందారు. వెంటనే ట్రక్కును ఆపిన స్థానికులు దానికి నిప్పంటించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతిపజేసి బ్రిగేడ్‌ను రప్పించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కి సన్మానం



నందిగామ(షాద్ నగర్) డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) : రంగారెడ్డి జిల్లా, నందిగామ మండల పరిధిలోని వెంకమ్మ గుడా గ్రామానికి చెందిన గొల్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా పూలమాల శాలవలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ గ్రామనికి సిసి రోడ్లు స్మశానవాటిక వీలైనంత త్వరలో పనులు ప్రారంభం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, గణేష్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, దేవేందర్ గౌడ్, శ్రీను, గిరెందర్, తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లలో స్టీల్ ఫ్యాక్టరీ పూర్తి

- శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ సీఎం రమేష్

తిరుమల, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : రెండేళ్లలో కడపలో శంకుస్థాపన చేసిన స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తిచేస్తామని తెదేపా ఎంపీ సీఎం రమేష్ అన్నారు. శనివారం ఆయన తిరుమల శ్రీవారిని ర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉక్కు సంకల్పంతో కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశామన్నారు. కేంద్రం చేయాల్సిన పని రాష్ట్రం చేస్తున్నందుకు సిగ్గుపడాలని ఆయన చెప్పారు. స్టీల్‌ఫ్యాక్టరీ నిర్మాణంపై ప్రతివారం సీఎం చంద్రబాబు సమీక్షిస్తారని తెలిపారు. రెండేళ్లలో స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తిచేస్తామని సీఎం రమేష్ చెప్పారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన జరగడంతో రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ తిరుమల వచ్చి మొక్కు తీర్చుకున్నారు. ఆదివారం రాత్రి కుటుంబసభులతో సహా శ్రీవారిమెట్టు మార్గంలో ఆయన కాలినడకన తిరుమల చేరుకున్నారు. శ్రీవారికి తలనీలాల మొక్కు తీర్చుకున్నారు. కడపలో ఉక్కు పరిశ్రమకు ఆయన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

రామాంజనేయ స్వామి ప్రవచనాలు



నందిగామ(షాద్ నగర్)డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) : రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలో శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో ఇంటి పార్టీ రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు మరియు ప్రవచనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడ్ను జిల్లెల బాల్ రెడ్డి, శ్రీను, మధు, వెంకటరెడ్డి, లింగం, ఎర్ర అంజయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, భక్త రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

ఆదిలాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని, ప్రజలు కూడా దీనిని గుర్తించాలని అటవీ అధికారులు అన్నారు.కవ్వాల్ అభయారణ్యంలో పులి సంచారం మంచి పరిణామమని, దీనిని గుర్తించి ప్రజలు జంతు సంరక్షణకు హకరించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు మొక్కల పెంపకం, సంరక్షణపై అటవీ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. వృక్ష సంపదతో ఒనగూరే లాభాలను,ప్రతి ఒక్కరూ చెట్ల పరిరక్షణ కోసం తమ వంతుగా ప్రయత్నం చేయాలని ఉద్బొదించారు. అడవులు హరించి పోవడంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని సకాలంలో వర్షాలు కురువక మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ఇంటింటా మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అడవిలో పెరుగుతున్న వివిధ వృక్ష జాతులు, ఔషద మొక్కలను సంరక్షించుకోవాలన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ చెట్లను పెంచడం బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. వివిధ రకాల చెట్ల ప్రయోజనాలను వివరించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అడవుల సంరక్షణ, తీసుకోవల్సిన చర్యలు, అడవులను కాపాడడం, వాటి ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ప్రమాదంలో పదిమంది దుర్మరణం

- ట్రక్కులు ఒకదానికొకటి ఢీకొడంతో ప్రమాదం

అహ్మదాబాద్, డిసెంబర్31 : గుజరాత్ కచ్ జిల్లాలో ఆదివారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన పది మంది దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కచ్ జిల్లాలోని భచౌ ప్రాంతానికి సమీపంలో రెండు ట్రక్కులు ఒకదానినొకటి ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఉప్పును తరలిస్తున్న ఓ ట్రక్కు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని ఎదురుగా వస్తున్న ప్రయాణికుల ట్రక్కును బలంగా ఢీకొంది. అదే సమయంలో వెనక నుంచి మరో భారీ వాహనం ఈ వాహనాలను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో ట్రక్కులో 11 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిలో పది మంది ప్రయాణికులు మృతి చెందినట్లు నిర్ధారించారు. వీరంతా గుజరాత్‌లోని భుజ్ ప్రాంతానికి వెళు తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రమాదం గురించి తెలుసుకొని బాధితులకు ప్రభుత్వం తరపున తగిన సహాయక చర్యలు అందించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు.

భారతీయులపైనే ప్రభావం ఎక్కువ

- నేరుగా ట్రంప్‌తో చర్చిస్తేనే సమస్యకు పరిష్కారం



న్యూఢిల్లీ, డిసెంబర్31 :

అమెరికాలో హెచ్1బీ వీసా పొందిన వారి జీవిత భాగస్వాములకు ఇచ్చిన వర్క్ పర్మిట్లను రద్దు చేయాలని ట్రంప్ సర్కార్ యోచిస్తున్న వేళ సహజంగానే అమెరికాలోనే ఉంటున్న వేలాదిమందికి అశనిపాతం కాగలదు. అదే జరిగితే వేల సంఖ్యలో భారతీయులు ఉపాధిని కోల్పోవాల్సి వస్తుంది. దీనిపై ఈ వేసవిలోనే ఓ నిర్ణయం జరుగనుందని, ఈ నిర్ణయంపై ప్రజాభిప్రాయాన్ని కూడా తీసుకుంటామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. హెచ్1బీ వీసా పొందినవారి జీవిత భాగస్వాములకు మునుపటి ఒబామా ప్రభుత్వం 2015లో హెచ్-4 వీసాలు జారీచేసి, చట్టబద్ధంగా పనిచేసుకొనే అవకాశం కల్పించింది. దీనిపై ట్రంప్ సర్కార్ ప్రస్తుతం కత్తికట్టింది. ట్రంప్ చేస్తున్న ఈ ప్రతిపాదనను చాలామంది వ్యతిరేకిస్తు న్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న వీసా విధానాలను మార్చవద్దని న్యూఢిల్లీ కోరుతోంది. ఈ విషయాన్ని అమెరికన్లకు తాము పదే పదే తెలియజేస్తున్నామని పేర్కొన్నాయి. భారతీయ నిపుణుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు వివిధ స్థాయిలో ప్రభుత్వం ప్రయత్నిస్తుంది అని ఓ అధికారి పేర్కొన్నారు. హెచ్1బీ వీసాదారుల జీవితభాగస్వాములకు అమెరికా 71వేలకు పైగా పని అనుమతి పత్రాలు జారీ చేసింది.

వీరిలో 90 శాతానికి పైగా భారతీయులే ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు మిగతా ప్రపంచానికి ఎలా ఉన్నా భారత్ లాంటి దేశాలకు పిడుగుపాటు కానున్నాయి. ఓ రకంగా ట్రంప్ నిర్ణయాలు రానున్న కాలంలో అమెరికాకు కూడా చేదు అనుభవాలు మిగిల్చనున్నాయి. భారత ఐటీ ఉద్యోగులు, కంపెనీల్ని టార్గెట్ చేస్తూ హెచ్1బీ వీసాలపై ఇప్పటికే పలు కఠిన నిబంధనలు విధించారు. వర్క్ పర్మిట్లను తొలగించి వారి స్థానాల్లో అమెరికన్లకు ఉద్యోగాలు ఇవ్వాలని భావిస్తున్నారు. ట్రంప్ ఎన్నికల ముందు చెప్పిన విధంగానే దీనిని తీసుకుని వచ్చారు. అయితే భారత్ ప్రయోజనాలు, ఆందోళనను అమెరికా ప్రభుత్వం, అక్కడి కాంగ్రెస్‌కు తెలియచేశామని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. మొత్తంగా అగ్రరాజ్యం తీసుకొంటున్న నిర్ణయాలు అక్కడి మన విద్యార్థులు, ఉద్యోగులను, ఇక్కడుంటున్న వారి తల్లిదండ్రులను.. అన్నింటికి మించి ఐటీ కంపెనీలను కలవర పెడుతున్నాయి. మరోవైపు అక్కడుండే విద్యార్థులకు బెదిరింపు హెచ్చరికలు జారీ అవుతున్నాయి. మధ్యతరగతి వాసుల్లో ఎక్కువ మంది ఇంజినీరింగ్ చదువు పూర్తి కాగానే హెచ్1బి వీసాతో అమెరికా వెళ్లాలని కలలు కంటుంటారు. ఈ వీసాపై అక్కడ ఆరేళ్లు ఉద్యోగం చేసేందుకు అవకాశం ఉంటుంది.

ఆ తరవాత గ్రీన్‌కార్డు పొందాలని ప్రయత్నాలు చేయడం వంటివి జరిగేవి. కానీ ఇప్పుడా పరిస్థితి ఉండకపోవచ్చనేది ఎక్కువ మందిలో ఆందోళన నెలకొంది. ప్రస్తుతం దేశీయంగానూ ఐటీ కంపెనీల పరిస్థితి ఆశాజనకంగా లేదు. ట్రంప్ నిర్ణయాల కారణంగా అమెరికా నుంచి తిరిగిచ్చే వారు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉంది. అమెరికాలోని ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యం అక్కడివారికే దక్కేలా ట్రంప్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. మొత్తంగా అమెరికాలోని భారత ఐటీ కంపెనీలు, నిపుణుల పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. మొత్తంగా గతానికి భిన్నంగా ఇప్పుడు అమెరికా కనిపించనుంది.

యథేచ్ఛగా అక్రమ ఇసుక నిల్వలు

- సమాచారమిచ్చిన స్పందించని సంబధిత అధికారులు?



కోహెడ(సిద్దిపేట)డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

మండల పరిదిలోని మోయతుమ్మెద వాగు పరిసర ప్రాంతాల్లో యథేచ్ఛగా అక్రమ ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకుని ఇష్టానుసారంగ వ్యవహరిస్తు రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు లారీల్లో అక్రమ రవాణా చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వాదాయానికి గండి కోడుతున్నారు. మండలంలోని రామచంద్రాపూర్ మోయ తుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ వరదకాల్వ సమీపం వద్ద గల ఎస్ఆర్సీ క్యాంప్ వెనుక బాగంలో అక్రమంగా సుమారు 200 ట్రాక్టర్ ట్రిప్పులు ఇసుక నిల్వలు ఏర్పాటు చేశారు.అక్రమ ఇసుక నిల్వలపై సంబధిత అధికారులు తహాశీల్దార్, అర్ఐ, వీఅర్ఓ కు సమాచారమందిన నిర్లక్ష్య దోరణిగా వ్యవహరిస్తు దాటవేసే దోరణిని అవలంభించడం గమనార్హం, స్థానిక గ్రామ వీఅర్ఏ శ్రీకాంత్‌కు సమాచార మందించగా అక్రమ ఇసుక నిల్వల వద్దకు వచ్చి సంబధిత అధికారులకు సమాచారం తెలిపిన స్పందించకపోవటం అశ్చర్యం, సంబదిత అధికారుల అండ దండలతోనే అక్రమ ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకుని ప్రతి రోజు సుమారు 200 ట్రాక్టర్ ట్రిప్పులపైనే యథేచ్ఛగా రవాణా చేస్తున్న అధికారుల అలసత్వానికి నిదర్శనమని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎపిఎస్ ఆర్టీసీలో సమ్మె సైరన్

- సమ్మె నోటీస్ ఇచ్చిన యూనియన్ నేతలు

అమరావతి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

ఏపీఎస్ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘమైన ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సురేంద్రబాబును యూనియన్ నేతలు సోమవారం కలిసి నోటీసును అందజేశారు. 50 శాతం వేతన సవరణతో పాటు అలవెన్సులను వందశాతం పెంచాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని నోటీసులో పేర్కొన్నారు. సంస్థ నష్టాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆర్థికసాయం అందించాలని, పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. సమ్మెకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) మద్దతు ప్రకటించింది.

పాడేరును కమ్మేసిన పొగమంచు

విశాఖపట్టణం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

విశాఖ జిల్లా ఏజెన్సీలో చలి చంపేస్తోంది. తీవ్రమైన చలి గాలులకు ప్రజలు గజగజలాడుతున్నారు. పాడేరు మొత్తాన్ని మంచు కమ్మేసింది. దీంతో దగ్గరలోని వ్యక్తులు కూడా కనిపించని స్థాయిలో మంచు అలముకుంది. చింతపల్లి, లంబసింగిలో 1.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. చింతపల్లిలో గత పదేళ్లలో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రత కావడం గమనార్హం. మినుములూరులో 3, పాడేరులో 4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. పొగమంచు కారణంగా రోడ్లు కనిపించక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. జి.మాడుగుల, హుకుంపేట లోయల్లో మంచు జల్లులు కురుస్తున్నాయి. జి.మాడుగులలో పార్కింగ్‌లో ఉంచిన ఓ కారుపై మంచు గడ్డలు కనిపించడం ఆశ్చర్యానికి గురిచేసింది. మరోవైపు సంవత్సరాంతం కావడంతో లంబసింగికి పర్యాటకుల తాకిడి ఎక్కువైంది. వాళ్లు కూడా చలిని తట్టుకోలేక అవస్థలు పడుతున్నారు.

జోరుగా ఓటరు నమోదు ప్రక్రియ

- కొత్త ఓటర్ల నమోదుకు చురుకుగా చర్యలు

జగిత్యాల, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆదేశాలతో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తులు ఓటరు నమోదు కార్యక్రమంలో బిజీగా ఉన్నారు. గ్రామాల్లో ఓటు నమోదు చేయించే పనిలో ఉన్నారు. వచ్చే పంచాయతీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల వరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాల్సిందేనని, ప్రజలను చైతన్యం చేసి ఓటరుగా నమోదు చేసే బాధ్యతను పార్టీ శ్రేణులు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ నేతలకు మార్గదర్శనం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త అర్హులైన వారిని ఓటరుగా చేర్చే పక్రియ చేపట్టాలనీ, దీన్ని అవకాశంగా తీసుకొని ప్రజా క్షేత్రంలోకి కార్యకర్తలు, నాయకులు వెళ్లాలని సూచించారు. ఓటరు నమోదుపై మార్గదర్శనం చేసేందుకు నియోజక వర్గాల వారీగా బాధ్యులను నియమించారు. ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని, ఓటు లేదు, జాబితాలో లేకుండా పోయింది, నమోదు కాలేదు అన్న మాటలు వినిపించకుండా చూడాలని ప్రకటించారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల నేపథ్యంలో జిల్లా, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఓటు నమోదులో నిమగ్నమయ్యారు. ఇదిలావుంటే జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలు గతంలో ఉండగా, ఇటీవలి కాలంలో రాయికల్, ధర్మపురి పట్టణాలను మున్సిపాలిటీలుగా మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో రెండు, మూడు చోట్ల ఓట్లు నమోదు చేసుకున్న వారు ఒకేచోట తమ ఓటు హక్కు పొందాలనీ, మిగిలిన వాటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ప్రకటించడంతో ఓట్ల జాబితాల్లో చాలా మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి. చాలా మంది కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు. కాగా పోలింగ్ సమయంలో చాలా మంది తమ ఓటు జాబితాలో లేదని వాపోవడం కనిపించింది. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల పక్రియ ముగిసిన అనంతరం జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియను సవాల్‌గా తీసుకుంది. దీంతో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశయేందవి అధికారులు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో ఓటర్లలో అవగాహన లేక కొన్ని ఓట్లు జాబితాలో లేకుండా పోయాయనీ, ఇప్పుడు వారంతా నమోదు చేసుకునే అవకాశముందని పేర్కొంటున్నారు.ఆన్‌లైన్ పక్రియ ద్వారా ఎక్కడి నుంచైనా ఓటు నమోదు చేసుకునే వీలుందనీ, విదేశాల్లో ఉన్న వారు తమ పాస్‌పోర్టు, ఆధార్‌కార్డు ఆధారంగా ఆన్‌లైన్ ద్వారా ఓటు హ క్కును తమ గ్రామంలో నమోదు చేసుకుంటున్నారని పేర్కొంటున్నారు. జిల్లాలో దాదాపు 50వేల మంది కార్మికులు వివిధ దేశాల్లో ఉపాధి పొందుతున్నారనీ, వారు ఓటు నమోదు చేసుకుంటే పెరుగుదల భారీగా ఉంటుందంటున్నారు.

హెచ్ఐవి రక్త దానంతో పశ్చాత్తాపం

- ఎలుకల మందు తాగి యువకుడి ఆత్మహత్య

చెన్నై,డిసెంబర్31 : ప్రభుత్వాస్పత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ గర్భిణికి హెచ్ఐవీ సోకిన ఘటన ఇటీవల తమిళనాడులో సంచలనంగా మారింది. చికిత్సకు వచ్చిన గర్భిణికి హెచ్ఐవీ వైరస్ ఉన్న రక్తం ఎక్కించడంతో ఆమె ఈ వ్యాధి బారిన పడింది. కాగా.. ఈ ఘటనలో గర్భిణికి రక్త దానం చేసిన దాత పశ్చాత్తాపంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. రామనాథపురం జిల్లాకు చెందిన ఓ 19ఏళ్ల యువకుడు గత నవంబరులో శివకాశి ప్రభుత్వాస్పత్రిలో రక్తదానం చేశాడు. అక్కడ సిబ్బంది హెచ్ఐవీ పరీక్షలు చేయకుండానే అతడి రక్తాన్ని సత్తూర్ ప్రభుత్వాస్పత్రికి పంపించారు. ఆ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ గర్భిణికి ఈ రక్తం ఎక్కించారు. అయితే రక్తదానం చేసిన యువకుడికి హెచ్ఐవి ఉందన్న విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. రక్తాన్ని దానం చేసిన ఆ యువకుడు ఇటీవల ఉద్యోగ ప్రయత్నాల్లో భాగంగా విదేశాలకు వెళ్లేందుకు వైద్యపరీక్షలు చేయించుకున్నాడు. ఆ పరీక్షల్లో అతడికి హెచ్ఐవీ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో అతడు వెంటనే శివకాశి ఆసుపత్రికి వెళ్లి సమాచారమిచ్చాడు. అయితే అప్పటికే ఆ రక్తాన్ని గర్భిణికి ఎక్కించినట్లు తెలిసింది. ఆమెకు కూడా వైద్యపరీక్షలు నిర్వహించగా.. హెచ్ఐవీ సోకినట్లు తేలింది. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిండం వల్లే ఈ తప్పిదం జరిగినప్పటికీ.. తన వల్ల ఓ మహిళకు హెచ్ఐవీ సోకడంతో ఆ యువకుడు మనస్తాపానికి గురయ్యాడు. గత గురువారం ఇంట్లో ఎలుకల మందు తిని ఆత్మహత్యకు యత్నించాడు. అప్రమత్తమైన కుటుంబసభ్యులు వెంటనే అతడిని మధురై రాజాజీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆ యువకుడు ఆదివారం ప్రాణాలు కోల్పోయాడు.

భివండి వస్త్ర దుకాణంలో అగ్నిప్రమాదం

థానె, డిసెంబర్31 :

ఇటీవల మహారాష్ట్రలో వరుస అగ్నిప్రమాద ఘటనలు జరుగుతున్నాయి. మహారాష్ట్రలోని భివండిలో సోమవారం ఉదయం ఓ దుస్తుల కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మూడు అగ్నిమాపక యంత్రాలు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశాయి. అయితే ఈ ఘటనలో ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గురువారం సాయత్రం ముంబయిలో ఓ నివాస భవనంలో మంటలు చెలరేగడంతో ఐదుగురు మరణించిన సంగతి తెలిసిందే. అందులో నలుగురు వృద్ధులు. శనివారం కూడా ముంబయిలోని రెండు ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరిగాయి. కానీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ నెలారంభంలో భివండిలో అగ్నిప్రమాదం కారణంగా దాదాపు 16 గోదాములు కాలి బూడిదయ్యాయి.

సంక్షేమ పథకాలకే పెద్దపీట వేస్తున్న కేసీఆర్

- పాలనలో ప్రత్యేకతను చూపుతున్న కెసిఆర్
- విమర్శలకు అభివృద్ధి పథకాలతో సమాధానం
- రేపటి పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే ప్రధానం

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

మంత్రివర్గకూర్పు, సచివాలయానికి రావడం మొదలు అనేక కార్యక్రమాలపై కెసిఆర్ ముందునుంచీ ప్రత్యేకంగానే ఉంటున్నారు. ఇప్పుడు అదే తరహాలో ఆయన కార్యాచరణ ఉండబోతున్నదని ఆయనే స్వయంగా ప్రకటించారు. తను కోరుకున్న విధంగా తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లడంలో విమర్శలను సైతం పట్టించుకోనని నిర్మొహమాటంగా ప్రకటించారు. పాలనాపరంగా కొన్ని లోటుపాట్లు ఉన్నాయన్న విమర్శలు ఉన్నా, సచివాలయంలోకి రావడం లేదన్న విమర్శలు ఉన్నా, ప్రగతిభవన్‌కే పరిమితం అయ్యారని ఆడిపోసుకుంటున్నా కార్యక్రమాలు మాత్రం ఆగడం లేదు. అనుకున్నంత వేగంగా అధికార యంత్రాంగం పని చేయకపోయినా సంక్షేమ కార్యక్రమాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాల్లో జోరుతగ్గలేదు. మిషన్ భగీరథ, 24గంటల విద్యుత్, మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాల అమలు, రైతుబంధు పథకానికి చెక్కుల పంపిణీ వంటి కార్యక్రమాలు ఎక్కడా ఆగడం లేదు సరికదా అవి సాకారమయ్యాయి. కొన్ని సాక్షాత్కరించాయి. అందుకే సిఎం కెసిఆర్ పాలనకు ప్రజల్లో ఆదరణ తగ్గడం లేదు. ఆయన మాటలపై నమ్మకం సడలలేదు. ప్రజలు పథకాల ద్వారా లబ్ది పొందడం వల్ల పాలనా పరంగా విపక్షాల విమర్శలే తప్ప ప్రజల నుంచి వ్యతిరేకత కానరావడం లేదనడానికి మొన్నటి ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఎందుకంటే నిరంత రాయంగా విద్యుత్ అందుతోంది. రైతులకు కూడా విద్యుత్ వస్తోంది. మాకొద్దీ విద్యుత్ అన్న ధోరణిలో రైతులు ఉన్నారు. ఇక మిషన్ భగీరథ వల్ల ఇప్పటికే అనేక గ్రామాల్లో మంచినీరు సరఫరా అవుతోంది. మిషన్ కాతీయతో చెరువుల్లో పుష్కలంగా నీరు చేరింది. మత్స్యకారులు చేపలు పెంచు కుంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే సిఎం కెసిఆర్ ప్రగతిభవన్‌కే పరిమితం అయ్యారను కుంటే కార్యక్రమాలు కూడా ఆగిపోవాలి. అంటే సిఎంగా కెసిఆర్ పాలనను మూస పద్దతిలో చూడడం లేదు. డిఫరెంట్‌గా పాలన సాగిస్తున్నారు. అందుకే గతంలో ఉన్న మాదరిగా ఉండాలని కోరు కుంటున్న వారికి ఈ ధోరణి నచ్చక పోవచ్చు. కార్యకర్తలు లేదా ప్రజా ప్రతి నిధులు వెలిబుచ్చే అభిప్రాయాలను పార్టీలో చర్చించి వారి అనుమానాలు నివృత్తి చేసే అవకాశాలను కెటిఆర్‌కు అప్పగించారు. ప్రజా ఉద్యమాలతో రాటు దేలిన కెసిఆర్ దృష్టి అంతా ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో గెలవడంతో పాటు, జాతీ య రాజకీయాల్లో ముందుకు సాగడం ఎలా అన్న దానిపైనే ఉన్నది. ఇప్పటికే గెలుపు గుర్రాలపై సర్వే చేయించుకున్నారు. 2001లో పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణ ఏర్పడే వరకు ఒక ఎత్తయితే, ఈ నాలుగేళ్లలో పార్టీ నడిచిన విధానం మరో ఎత్తు. ఈ అంశాల ఆధారంగా కెసిఆర్ ఎలాంటి అడుగుల వేయబోతున్నారో, నేతలు కార్యకర్తుల ఇంకా ఏం చేయాలో వివరించే అవకాశాలే ఎక్కువ. తాను చేపట్టిన పనుల ద్వారా ప్రతిపక్షాలను పూర్తిగా నిర్వీర్యం చేయడంలో, వాళ్లకు సరైన ఎజెండా లేకుండా చేయడంలో కెసిఆర్ విజయం సాధించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల గుమ్మంలోకి తీసుకుని వెళ్లారు. దీంతో తమ ఓటు బ్యాంకులను సుస్థిరం చేసు కున్న ఆత్మవిశ్వాసం సిఎం కెసిఆర్ మొదలు కార్యకర్తల వరకు ఉంది. తాము 16 ఎంపి సీట్లు గెలుచుకోబోతున్నట్టు ఇటీవలి కాలంలో కెసిఆర్ పలుమార్లు చెప్పారు. సర్వేలన్నీ టిఆర్ఎస్‌కు పట్టం కడుతున్నట్టు అసెంబ్లీ ఎన్నికల ముందు చెప్పినట్లుగానే వచ్చాయి. అయినా పార్టీలో లోపాలను కనిపెట్టలేనంత గుడ్డిగా కెసిఆర్ లేరు. అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఎవరు ఎలా ఉన్నారో పక్కాగా లెక్కలు ఉన్నాయి. నియోజకవర్గ స్థాయిలో పార్టీ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంది. ఎక్కడెక్కడ లోటుపాట్లు ఉన్నాయో, ఎక్కడ సరిదిద్దుకోవాలో కూడా బాగా తెలిసిన వ్యక్తి కెసిఆర్. అందుకే తనకు వివిధ మార్గాల ద్వారా అందుతున్న నివేదికల ఆధారంగా పార్టీ కోసం ఏ నిర్ణయం తీసుకోవాలో అధినేత కెసిఆర్ ఎప్పటి కప్పుడు అంచనా వేస్తూనే ఉంటారు. కేసీఆర్ ఎప్పటికప్పుడు నిరంతరం అన్ని రంగాలపై సమీక్షిస్తూనే ఉన్నారు.

సింగరేణి ఉద్యోగులకు పదవీ విరమణ



గోదావరిఖని, డిసెంబర్ 31, (న్యూస్‌పేజ్) : సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీఎం కార్యాలయంలో ఫారెస్ట్ విభాగం, పర్సనల్ డిపార్ట్‌మెంటులో సుదీర్ఘ కాలం సేవలందించిన బొదుగు రాజయ్య, సందె లక్ష్మీ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సోమవారం ఘనంగా సన్మానించారు. ఆర్‌జీ-1 జీఎం కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి యస్ఓటూజీఎం యం.త్యాగరాజు, డీజీఎం (పర్సనల్) బి.హన్మంతరావు ప్రత్యేకంగా హాజరయ్యారు. అనంతరం రాజయ్య, లక్ష్మీని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాజయ్య, లక్ష్మీ సుదీర్ఘకాలం పాటు చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదలి అందరి మన్ననలు పొందారన్నారు. వారు శేష జీవితాన్ని సుఖవంతంగా గడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ మేనేజర్ దేవిడ్ అఖిలాష్, డివైపీఎం గంగాధర్, సలీం, సమ్మయ్య, సత్యనారాయణ, ఇతర అధికారులు, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం

గోదావరిఖని, డిసెంబర్ 31, (న్యూస్‌పేజ్) :



రిజర్వేషన్లలో బీసీలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలను రాజకీయంగా దూరం చేస్తుందని ఆరోపించారు. బీసీల ఎదుగుదలను నిర్వీర్యం చేయడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. బీసీల అభివృద్ధికి ఉక్కుపాదం మోపుతుందన్నారు. ఈ విషయంలో నిజనిర్ధారణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఆర్డినెన్స్ ద్వారా బీసీల రిజర్వేషన్లను అమలు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని బీసీలకు అన్యాయం జరుగకుండా చూడాల్సిన బాధ్యత టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉందన్నారు. లేనట్టయితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. కాగా, జీడీకే. 5వ ఓపెన్‌కాస్టును ఏర్పాటు చేయరాదని కోరారు. ఇప్పటికే ఓసీపీలతో పారిశ్రామిక ప్రాంతం బొందలగడ్డగా మారిందన్నారు. ఈ విషయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చొరవ తీసుకుని, ఓసీపీని అడ్డుకోవాలన్నారు. అదే విధంగా పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు, తీర్మానాలు చేయాల్సిన స్టాండింగ్ కమిటీ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ గౌరవ సలహాదారునిగా నియమించుకోవడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి తీర్మానాలు చరిత్రలో ఎక్కడాలేవని ఎద్దేవచేశారు. కౌన్సిల్ ప్రమేయం లేకుండా మేయర్ రాజమణి ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. పదవులపై సోమారపు సత్యనారాయణకు వాంఛలేదన్నారు. దొంగచాటుగా ఓ మహిళను మేయర్‌గా చేసి, ఈ ప్రాంత అభివృద్ధిపై పెత్తనం చెలాయించడానికి సత్యనారాయణ పూనుకోవడం సహించరానిదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, వెంగల పద్మ, నాయకులు గాదం విజయ, నందు, బొమ్మక రాజేష్ తిప్పారపు శ్రీనివాస్, ఎంచర్ల మహేష్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కశ్మీర్‌లో చొరబాటుదారుల కుట్ర భగ్నం

- చొరబాటుదారులకు పాక్ ఆర్మీ పూర్తి మద్దతు
- ఇద్దరు చొరబాటుదారులు హతం
- మృతుల నుండి ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం

శ్రీనగర్, డిసెంబర్31 : జమ్ము కశ్మీర్‌లో పాక్ కుట్రలను భారత్ తిప్పికొట్టింది. భారీ ఉగ్ర కుట్రను గుర్తించి అడ్డుకుంది. సరిహద్దుల నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు పాకిస్థాన్ చొరబాటుదారులు ప్రయత్నించగా భారత సైనికులు అడ్డుకున్నారు. నాగౌమ్ సెక్టార్‌లో ఎల్‌ఓసీ వద్ద భారత సైనికుల పోస్ట్‌లపై దాడులు చేసేందుకు పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ బృందం(పాక్ బీఏటీ) ప్రయత్నించింది. దీంతో వెంటనే స్పందించిన మన బలగాలు ఎదురుదాడికి దిగి పాక్‌కు చెందిన ఇద్దరు చొరబాటుదారులను మట్టుబెట్టారు. మృతుల నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, పాక్‌లో తయారైన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మీ అధికార ప్రతినిధి వెల్లడించారు. భారీ దాడికి కుట్ర పన్ని చొరబాటుకు యత్నించారని అధికారులు భావిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో సైనికులు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చొరబాటుదారులు సాధారణ పాకిస్థాన్ సైనికులు ధరించే దుస్తులు ధరించి ఉన్నారని.. ఎల్‌ఓసీ వెంబడి ఉన్న దట్టమైన అడవుల గుండా భారత్‌లోకి ప్రవేశించాలని ప్రయత్నించారని తెలిపారు. వారి కదలికలను గమనించి మన సైనికులు వెంటనే కాల్పులు ప్రారంభించారని.. రాత్రంతా కాల్పులు కొనసాగాయని వెల్లడించారు. చొరబాటుదారుల మృతదేహాలను తీసుకెళ్లాలని పాకిస్థాన్ సైన్యానికి సమాచారం ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కాల్పులు జరుగుతున్న సమయంలో పాక్ ఆర్మీ ఈ చొరబాటుదారులకు పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పారు. సకాలంలో స్పందించి చొరబాటుదారుల కుట్రను భగ్నం చేసినందుకు ఆర్మీ అధికారులు సైనికులను ప్రశంసించారు.

నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తా..

- రామగుండం ఎమ్మెల్యే చందర్



గోదావరిఖని, డిసెంబర్ 31,(న్యూస్‌పేజ్) : రామగుండం నియోజకవర్గ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ... సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని పాత డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి సోమవారం ప్రవేశించారు. అనంతరం పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండటమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కార్యాలయాలను ఏర్పాటు చేసిందన్నారు. అంతేకాకుండా ఈ కార్యాలయంలో నివాసం కూడా ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల సమస్యలను తక్షణం తీసుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో సంపూర్ణ అభివృద్ధి సాధించడానికి ప్రణాళిక బద్దంగా ముందుకు పోతానన్నారు.

ఇప్పటికే బస్తీబాట, పల్లె నిద్ర కార్యక్రమాలను చేపట్టామని పేర్కొన్నారు. నియోజక వర్గంలోని అన్ని ఏరియాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన ప్రణాళిక రూపొందిస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలతో అభివృద్ధి చేపడుతానని చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులతో పాటు మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్లు కుంట సాయి, చుక్కల శ్రీనివాస్, బద్రి రజిత, రవినాయక్, తస్లీంబాను, చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు దీటి బాలరాజు తదితరులు ఉన్నారు. కాగా, గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా వున్న రామగుండం నగరపాలక దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే చందర్ సోమవారం సందర్శించారు. ఈసముదాయాన్ని ఉపయోగంలోకి తీసుకరావాలని మేయర్ జాలి రాజమణి, కమిషనర్ బి.శ్రీనివాస్‌ను ఆదేశించారు. అదే విధంగా పాలకుర్తి మండలంలోని కుక్కలగూడురులో కొత్తగా నిర్మించిన బ్రిడ్జిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతర్గాం మండలం పుట్నూరులో అభివృద్ధి పనుల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు.

అక్రిడిటేషన్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలి

-భద్రాద్రి కొత్తగూడెం డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్

కొత్తగూడెం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : పాత్రికేయులకు 2017-18 సంత్సరాలకు జారీ చేయబడిన అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి డిసెంబర్ మాసాంతంలో ముగిసి పోతున్నందున మార్చి మాసాంతం వరకు రెన్యువల్ చేయుటకు ఆశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు రెన్యువల్ చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రజత్‌కుమార్ సైనీ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. గతంలో అక్రిడిటేషన్ కార్డులు పొందిన పాత్రికేయులకు కొత్తగూడెం పట్టణంలోని బాబుక్యాంపు, జడ్పీ క్వార్టర్స్ నందు ఉన్న జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అక్రిడిటేషన్ కార్డులు మార్చి మాసంతం వరకు జారీ చేయునున్న రెన్యువల్ స్లిప్పులు అందజేస్తామని ఆయన వివరించారు. రెన్యువల్ స్లిప్పులు తీసుకొను అక్రిడిటేషన్ కార్డులు కలిగిన పాత్రికేయుల రెన్యువల్ స్లిప్పులు కొరకు డిపిఆర్ఓ కార్యాలయంనకు వచ్చునపుడు తమ వెంట అక్రిడిటేషన్ కార్డు జిరాక్స్ ప్రతితో పాటు ఒక పాస్ ఫొటోను వెంట తెచ్చుకోవాలని చెప్పారు. పాత్రికేయులు బస్‌పాసులు మార్చి మాసాంతం వరకు రెన్యువల్ చేసుకొనుటకు గతంలో తీసుకున్న బస్‌పాస్‌ను ఆర్టీసి కౌంటర్ నందు అందజేసి 30 రూపాయలు చెల్లించినట్లు అయితే



మార్చి 2019 మాసాంతం వరకు చెల్లుబాటు అయ్యే విధంగా ఆర్టీసి అధికారులు బస్‌పాస్ జారీ చేస్తారని చెప్పారు. కావున పాత్రికేయులు ఈ విషయాలను గమనించి అక్రిడిటేషన్ కార్డులు, బస్‌పాస్‌లు రెన్యువల్ చేయించుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

దిశపై అధికారులు సమగ్ర అవగాహన పొందాలి

కొత్తగూడెం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : జనవరి 5వ తేదీన జరిగే దిశ కార్యక్రమంపై అధికారులందరూ సమగ్ర అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో దిశ కార్యక్రమంలో సమీక్షించే కేంద్ర ప్రభుత్వ పథకాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యశాఖ-నేషనల్ హెల్త్ మిషన్, విద్యుత్-దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన, త్రాగునీరు, రహదారులు, ప్రభుత్వ భవనాలు, దీపం పథకం, స్వచ్‌భారత్, అమృత్, డిజిటల్ ఇండియా, ప్రధాన మంత్రి గ్రామ సాడక్ యోజన, వ్యవసాయ శాఖ-ప్రధాన మంత్రి ఫజల్ బీమా యోజన, ఉపాధి కల్పనశాఖ-ప్రధాన మంత్రి కౌశల్‌వికాష్ యోజన వంటి పథకాల అమలు తెరుతెన్నులను కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. అధికారులు అందించే ప్రతి నివేదిక తెలుగులోను, ఇంగ్లీష్ భాషలలో సాఫ్ట్, హార్డ్ కాపీలను అందించాలన్నారు. గతంలో నమోదైన అభ్యంతరాలను కూడా పరిష్కరించాలన్నారు. రాజీవ్ విద్య దీవెన పై సమీక్షించారు. పథకాలకు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పౌరసరఫరాల శాఖతో ధాన్యం కొనుగోళ్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరుపనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి లక్ష్మణ్ కలెక్టర్‌కు వివరించారు. వైద్యశాఖ పనితీరు మెరుగుకై చేపట్టిన బయో మెట్రిక్ విధానంతోనే ఇకపై జీతాలు చెల్లించడం జరుగుతుందని, అలాగే ఇకపై ప్రతి శాఖకు బయోమెట్రిక్ విధానం అమలు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దిశ ముందస్తు సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు సహాయ కలెక్టర్ ఇలా త్రిపాటి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి జగత్‌కుమార్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నాలుగేళ్ల అభివృద్ధిపై శ్వేతపత్రం ఇవ్వాలి

కడప, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : నాలుగు సంవత్సరాల మున్సిపాలిటీ పాలకమండలి అభివృద్ధి కార్యక్రమాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం ఉదయం మైదుకూరు సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో మైదుకూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు షరీఫ్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో జరిగిన మరుగుదొడ్ల అవినీతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ అయిన తరువాత మొదటి పాలకమండలి గడిచిన నాలుగు సంవత్సరాల మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో గత నాలుగు సంవత్సరాలలో ఏ ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని, మైదుకూరులోని వెంకట సుబ్బయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ, చెండు కాలనీ, తదితర ప్రాంతాలలో ఇంత వరకు కనీసం సీసీ రోడ్లు కూడా వేయలేదని తెలిపారు. పెండింగ్లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందలేదని చెప్పారు. నిజాయితీగా కట్టుకునే లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులకు నిర్మాణం చూపకుండానే, కొన్ని లక్షల రూపాయల మరుగుదొడ్ల అవినీతికి పాల్పడ్డ వ్యక్తులను కాపాడుతూ వస్తున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన వ్యక్తులను విచారించి వారిపై కేసులు నమోదు చేయాలని, ఇందుకు సహకరించిన అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని షరీఫ్ డిమాండ్ చేశారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఎంపి శంకుస్థాపన

ఏలూరు, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. నిడదవోలు గాంధీ బొమ్మ సెంటర్లో 201 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఒబి) నిర్మాణ పనులకు సోమవారం ఉదయం రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యులు మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే బురుగుపల్లి శేషారావులు భూమి పూజ చేశారు. ఈ బ్రిడ్జితో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని ఎంపి మురళీ మోహన్ అన్నారు. వంతెన కోసం పోరాడి నిధులు సాధించామని అన్నారు.

న్యూ ఇయర్ వేడుకలపై కఠిన వైఖరి

కాకినాడ, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : కొత్త సంవత్సరం పేరుతో మద్యం తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి ఎస్ఐ వి.శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం ఉదయం ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ.. సఖినేటిపల్లి సెంటర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లకు బ్రీత్ ఎన్‌లైజర్‌తో పరీక్షిస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేసి వాహనాలు ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రైవర్లు తప్పని సరిగా లైసెన్స్ పొంది ఉండాలన్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఉండాలని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నామన్నారు. నిబంధనలు పాటించి పోలీసు సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు.

కరవు కోరల్లో అనంత జిల్లా : సీపీఎం

అనంతపురం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : కరువు కోరల్లో అనంత జిల్లా ' సిపిఎం బుక్ లెట్ ఆవిష్కరణను సోమవారం నిర్వహించారు. రాప్తాడు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ' కరువు కోరల్లో అనంత జిల్లా ' బుక్ లెట్ ను ఆవిష్కరించారు. 2009 వ సంవత్సరం నుండి 2018 వ సంవత్సరం వరకు 10 సంవత్సరాల పాటు తీవ్రమైన కరువు కాటకాలలో కూరుకుపోయి కొట్టుమిట్టాడుతున్న అనంతపురం జిల్లాలోని కరువు రైతుల ఆత్మహత్యలను, దీన గాథను, వ్యవసాయ సంక్షోభాన్ని, రైతులు ప్రతి సంవత్సరం వ్యవసాయాన్ని వదిలి వలసలు పోతున్న వివరాలను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, కఅష్ణా జలాల కోసం కమ్యూనిస్టుల పోరాటాలను, కరువు వరమా.. శాపమా.. అనే అంశాన్ని, నకిలీ విత్తనాలు, కల్తీ మందులు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ.. అనంతపురం జిల్లా అంతా కరువుల చరిత్ర అని, నూతన రాజకీయ ప్రత్యామ్నాయమే దీనికి పరిష్కారం అంటూ అనేక అంశాలను ఈ బుక్ లెట్ ద్వారా తెలిపారు. ప్రజలు, మేధావులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని చదవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతలయ్య, బండి శ్రీరాములు, లింగన్న, కఅష్ణారెడ్డి, నారాయణ స్వామి, చెన్నారెడ్డి, లక్ష్మీ నారాయణ, మాధవరెడ్డి, నారాయణ, తదితరులు పాల్గన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్

సిద్దిపేట బ్యూరో, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : సిద్దిపేట జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.కొత్త సంవత్సరంలో ప్రజలు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ప్రతి ఇల్లు సుఖసంతోషాలకు నెలవు కావాలని ఆకాంక్షించారు.



కెటిఎస్‌లో నూతన సంవత్సర వేడుకలు..



గోదావరిఖని, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : గోడవరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ పల్లెల మంజుల శ్రీనివాసరెడ్డి హాజరై గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. విద్యార్థులు తరగతుల వారీగా కేక్ కట్ చేసి నృత్యలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ రాజిరెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, స్పోర్ట్స్ కన్వీనర్ బోయిని తిరుపతి, పిఇటీలు మల్లిక్, వెంకట్, నాగరాజు, వసంత, శేఖర్, సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవమాన భారంతో వ్యక్తి ఆత్మహత్య

కడప, డిసెంబర్31(న్యూస్‌పేజ్) : దొంగతనం నేరం మోపడంతో అవమానాన్ని తట్టుకోలేక మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం కడపలోని కమలాపురంలో చోటు చేసుకుంది. స్థానిక సమాచార ప్రకారం...రామంజనేయులు అనే వ్యక్తి బేల్దారి కూలి పని చేసుకుంటూ కమలాపురంలో నివాసముంటున్నాడు. రోజువారీ కూలీకి అలంఖాన్ పల్లెకు వెళ్తుంటాడు.అయితే ఈక్రమంలో గత శుక్రవారం ఓ ఇంట్లో పనికి వెళ్లాడు. అయితే అక్కడి ఇంటి యజమానులు తమ ఇంట్లో గత శుక్రవారం డబ్బు పోయిందని, ఆ సమయంలో రామంజనేయులుతో పాటు మరో ఇద్దరు కూలీలు కూడా వారి ఇంటి వద్ద ఉన్నారని వారి మీద నింద మోపి అవమానించారు. ఈ నిందపడిన అవమాన భారంతో మనస్తాపానికి గురైన రామాంజనేయులు సోమావారం ఉదయం వాస్మల్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

కెసిఆర్‌వి చౌకబారు విమర్శలు

కాకినాడ, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : కెసిఆర్ చౌకబారు విమర్శలు మానుకోవాలని బోళ్ల బోళ్ల వెంకట రమణ హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన విమర్శలను జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ఖండించారు. సోమవారం రాజోలు పార్టీ కార్యాలయంలో బోళ్ల విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిపై దిగజారి చౌక బారు విమర్శలు చేయడం కేసీఆర్‌కు తగదన్నారు. జాతీయ రాజకీయాల్లో చంద్రబాబుకు ఉన్న ఆదరణను ఓర్వలేక కేసీఆర్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రానికి తొమ్మిదేళ్ల ముఖ్యమంత్రిగా, పదేళ్ల ప్రతిపక్ష నేతగా పని చేసి ప్రస్తుత పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. విలువలతో కూడిన విమర్శలతో హుందాతనం కలిగి ఉండాలని సూచించారు. చంద్రబాబుకు అంతర్జాతీయ భాష ఇంగ్లీష్, జాతీయ భాష హిందీ, మాతృ భాష తెలుగుపై పూర్తిగా పట్టున్న విషయం దేశ ప్రజలకు తెలుసన్నారు. భాష కంటే సంస్కారం ముఖ్యమని, సంస్కారంతోనే గౌరవం వస్తుందన్న విషయాన్ని కేసీఆర్ తెలుసుకోవాలని హితవు పలికారు.

బెట్టింగ్ ఉచ్చులోపడి యువకుడి ఆత్మహత్య

విజయవాడ, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : బెట్టింగ్ మోజు యువకుడి ప్రాణం తీసింది. బెట్టింగ్‌కు యువకుడు బలైన ఈ ఘటన సోమవారం బెజవాడలో చోటు చేసుకుంది. విజయవాడ గన్నవరం ఐటీ పార్క్ సమీపంలో నివాసముంటున్న ఏసుపాదం (17) క్రికెట్ బెట్టింగ్ మోజులో పడి, పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాడు. దీంతో బాకీ తీర్చాలంటూ ఇటీవల ఏసుపాదంపై ఒత్తిడి పెరిగిపోయింది. ఒత్తిడిని తట్టుకోలేక యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ నేపథ్యంలోనే.. ఇటీవల బెజవాడ శ్రీనగర్ కాలనీలో పందాలు కాసి మరో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. విజయవాడ కేంద్రంగా బెట్టింగ్ సాగిస్తున్న ముఠాను కనుగొనే ప్రయత్నంలో పోలీసులు నిమగమయ్యారు.

రాత్రి ఫ్లై ఓవర్ల మూసివేత..

- ప్రమాదాలు అరికట్టేందుకే అన్న పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : నూతన సంవత్సరం చివరి రోజున యువత అత్యుత్సాహాన్ని కట్టడి చేసేందుకు భాగ్యనగరం పోలీసులు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నగరంలోని వీఐపీ పరిధిలో ఉండే ఫ్లై ఓవర్‌తో పాటు మరి కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లోని ఫ్లై ఓవర్లను సోమవారంరాత్రి 10 గంటల తర్వాత మూసివేస్తున్నట్లు నగర పోలీసులు ప్రకటించారు. ఎక్కడికక్కడ కాపు కాసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని హెచ్చరించారు. ఘర్షణలు చోటు చేసుకోకుండా.. శాంతి భద్రతల పోలీసులు ఒక వైపు, ట్రాఫిక్ ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు మరో వైపు చర్యలు తీసుకుంటారని ఉన్నతాధికారులు వెల్లడించారు. మద్యం మత్తులో అత్యంత వేగంగా ద్విచక్ర వాహనాలు, కార్లు నడిపేందుకు యువత ఉత్సాహం చూపుతారని, ఇందుకోసం ఎక్కువగా ఫ్లై ఓవర్లు వినియోగిస్తారని, అందుకే వీటిని మూసేస్తున్నామన్నారు. కొందరు ఫ్లై ఓవర్లపైనే వాహనాలను నిలిపి చిందులు వేసే అవకాశం ఉందని, ఇవన్నీ రాత్రిపూట ప్రమాద హేతువులుగా మారుతాయని ట్రాఫిక్ పోలీసులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వీఐపీలు ఎక్కువగా ఉండే వెస్ట్‌జోన్‌లో పలు ఫ్లై ఓవర్‌లు ఉన్నాయని, బేగంపేట ట్రాఫిక్ పీఎస్ పరిధిలో పీఎన్‌టీ, ప్రకాష్‌నగర్, బేగంపేట, పంజాగుట్ట పరిధిలోని గ్రీన్‌ల్యాండ్, సీఎం క్యాంపుకార్యాయం, పంజాగుట్ట ఫ్లై ఓవర్లు ఉన్నాయని తెలిపారు. వీటిని రాత్రి 10 గంటల తర్వాత మూసివేయనున్నామని ప్రకటించారు. వెస్ట్‌జోన్ ట్రాఫిక్ పరిధిలోని పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఎస్‌ఆర్‌నగర్, బేగంపేట ట్రాఫిక్ పీఎస్ల పరిధిలో స్టార్ హోటళ్లు, పబ్‌లు ఎక్కువగా ఉండడంతో పోలీసులు ఆ ప్రాంతాలపై గట్టి నిఘా ఉంచుతున్నారని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

అమ్మో ఫోన్.. పేలిన ఐఫోన్

వాషింగ్టన్, డిసెంబర్31 : ఆపిల్ ఐఫోన్ అంటే స్టాండర్డ్‌కు మారుపేరు. అత్యున్నత ప్రమాణాలతో ఈ ఫోన్లు తయారవుతాయని పేరుంది. అలాంటి ఆ కంపెనీ ఫ్లాగ్‌షిప్ మోడల్ అయిన ఐఫోన్ చా మ్యాక్స్ ఫోన్ పేలడం ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నది.జోష్ హిలార్డ్ అనే వ్యక్తి ప్యాంట్ జేబులో పెట్టుకున్న ఐఫోన్ చా మ్యాక్స్ ఫోన్ పేలిన ఘటన అమెరికాలోని ఒహాయో రాష్ట్రానికి చోటు చేసుకుంది. దీంతో ఆపిల్ సంస్థపై కేసు కూడా వేశాడు. తన జేబులో ఫోన్ పెట్టుకున్న కొద్దిసేపటికి వేడి మొదలైందని, వింత వాసన వచ్చిందని అతను చెప్పాడు. ఆ వెంటనే ఫోన్ నుంచి పసుపు, ఆకుపచ్చ రంగులోని పొగ వచ్చిందని తెలిపాడు. జేబులో ఉన్నపుడే మొబైల్‌లో మంటలు రావడంతో వెంటనే ఆర్పేసిన హిలార్డ్ ఇదే విషయాన్ని ఆపిల్ సంస్థకు చెబితే.. కొత్త ఫోన్ ఇస్తామని చెప్పిందని, కానీ తాను మాత్రం చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నట్లు అతను వెల్లడించాడు. ఆపిల్ కస్టమర్ కేర్ సర్వీస్ కూడా సరిగా లేదని, దీంతో తన పాడైన ఫోన్‌తో తిరిగి ఇంటికి వచ్చినట్లు హిలార్డ్ తెలిపాడు. ఈ మధ్యే ఐఫోన్ చీ కూడా పేలిన సంగతి తెలిసిందే.

ఫిర్యాధులపై వెంటనే స్పందించాలి

సిద్ధిపేట బ్యూరో, డిసెంబరు 31 (న్యూస్‌పేజ్) :



ప్రజావాణికి వచ్చే విజ్ఞప్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని సిద్ధిపేట జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్ ఆదేశించారు. జిల్లా కేంద్రమైన సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జేసీ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని, వచ్చే విజ్ఞప్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని, పరిష్కరించిన వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. వివిధ అంశాలపై దాదాపు 40 దరఖాస్తులు వచ్చాయని జేసీ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి-డీఆర్వో చంద్రశేఖర్, సిద్ధిపేట ఆర్డీఓ జయచంద్రా రెడ్డి, డీఈఓ రవికాంత్, డీడబ్ల్యూఓ జరీనా బేగం, మైనింగ్ శాఖ అధికారి సాయిబాబా, ఆడిట్ అధికారి వేణు మాధవ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం

ఓల్డ్ బోయిన్ పల్లి, డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) :



సికింద్రాబాద్ బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు జరిగాయి. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కమీషన్ ఏజెంట్స్, హమాలీలు పాల్గొని మార్కెట్ లోని అన్ని ప్రాంతాలను చీపుర్లు పట్టుకొని ఊడ్చేశారు. సూమారు నూటయాబై మంది పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, మార్కెంటింగ్ విభాగం అధికారిని శ్రీమతి మాధురిక ఆధ్వర్యంలో జరిగిన స్వచ్చా భారత్ లో బోయిన్ పల్లి వ్యవసాయ కమిటి చైర్మన్ జి. నరేందర్ గౌడ్, చైర్మన్ వై.జె.పద్మా హర్ష, జి.లక్ష్మిదేవి, కార్యధర్శి పద్మజా తదితరు పాల్గొన్నారు. ఎల్లవేళలా మార్కెట్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,అపుడే వ్యాపారాలు విజయవంతంగా నిర్వహించు కొనగలుగు తామని శ్రీమతి మాధురిక అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు విజయ వంతంగా జరుగుతున్నాయని కూడా అన్నారు.

'యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' రద్దు చేయాలి

–జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందచేత



సిద్దిపేట, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : ఈ చిత్రంలో సోనియా గాంధీని, మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌ని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీని అవమానించే విధంగా ఆ గౌరవ పరిచే విధంగా ఈ చిత్రాన్ని చిత్రీకరించారు. ఇటువంటి చిత్రాల వల్ల కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను అవమానించే విధంగా ఉందని దీని వలన కార్యకర్తలు నాయకులకు మనోభావాలు దెబ్బ తింటాయని, ఈచిత్రం విడుదల రద్దు చేయాలని సవినయంగా కోరుకుంటున్నాము. ఈ చిత్రం తీసిన వారిని చట్టప్రకారం శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నుండి అందుబాటులో ఉన్న సిద్దిపేట జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మకార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిసి మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తు ఇమామ్, యూత్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం, 28వ వార్డు ఇంచార్జి ప్యాయజ్, చిన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దిగిపోయిన సింగరేణి కార్మికులు..

మెడికల్ స్కీను సద్వినియోగం చేసుకోవాలి –జీఎం

– కొత్తగూడెం ఏరియాలో (సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డుల పంపిణీ

కొత్తగూడెం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : పదవీ విరమణ పొందిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించే తలపుతో మొదలు పెట్టిన సిపిఆర్ఎంఎస్(నాన్ ఎగ్జిక్యూటివ్) పథకంలో భాగంగా కొత్తగూడెం ఏరియాలో దాదాపు 550 కార్డులు పంపిణీ చేసే కార్యక్రమానికి జనరల్ మేనేజర్ కేవి రమణ మూర్తి ప్రారంభించారు. కొత్తగూడెం ఏరియా పివికే–5 గనిలో సోమవారం సిపిఆర్ఎంఎస్–ఎన్ఈ మెడికల్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. తొలుత ఏజిఎం పర్సనల్ పి శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఆర్ఎంఎస్(నాన్ ఎగ్జిక్యూటివ్) అర్హతలు మరియు పథకం పూర్తి వివరాలు వాటి ఫలితాలు కార్మికుల అవగాహన కొరకు తెలియ జేసారు. తరువాత జిఎం కేవి రమణ మాట్లాడుతూ సిపిఆర్ఎంఎస్(నాన్ ఎగ్జిక్యూటివ్) పదవీ విరమణ చేసిన కార్మికులకు ఈ పథకం ఎంతో లాభదాయకం అని, అనారోగ్యానికి గురైనప్పుడు కార్మికుడు/భార్య కార్పోరేట్ వైద్యం కొరకు ఎంప్యానెల్డ్ హాస్పిటల్‌లో వైద్యం పొంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. పదవీ విరమణ పొందిన '6 గురు' కార్మికులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ అలాగే కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం నారాయణరావు, ఏజెంట్ బైద్య, ఏజిఎం పర్సనల్ పి శ్రీనివాస్, మేనేజర్ శ్రీనాధ్, సేఫ్టీ ఆఫీసర్ మనోజ్ కుమార్, టిబిజికేఎస్ రీజనల్ సెక్రెటరీ కుసాన వీరభద్రయ్య, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు రజాక్,డిప్యూటీ మేనేజర్ భాస్కర్ రావు, పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య, సంక్షేమ అధికారి అనిల్ కుమార్ ఇతర సంబంధిత అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

తహశీల్ధారుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



మార్కాపురం (ప్రకాశం), డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : 21వ శతాబ్దంలో కూడా దళిత మహిళలపై పెత్తందారుల అరాచకాలు, అసభ్యకర పదజాలాతో దూషంచడం వంటి క్రియలు రోజు రోజుకు పెరుగుతున్నాయే తప్ప ప్రజాస్వామ్యంలో దళితుల పట్ల పెత్తందారుల వ్యవస్థలో స్వాముల అయినా ప్రభుత్వ అధికారులలోను, ప్రజాప్రతినిధులలోనూ ఆవగింజంతకు ఇచ్చిన విలువ దళిత మహిళలకు ప్రాధాన్యత కరువైందని ఆంధ్ర ప్రదేశ్ దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గొట్టిముక్కల సుజాత సోమవారం నాడు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. వివరాల్లోకెళ్తే ఎర్రగొండపాలెం పట్టణవాసి మెడబలిమి సుబ్బమ్మ అను దళిత మహిళకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇల్లు మంజూరు కాగా ఇంటి స్థలం కొరకై గతమూడు నెలలుగా ఎర్రగొండపాలెం మండల రెవిన్యూ తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎవరు కూడా చొరవ తీసుకోకపోగ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుండడంతో ఈ యొక్క దళిత మహిళ న్యాయం కోసం దళిత మహిళ సంఘాల నేతలను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహణ సమయంలో మండల రెవిన్యూ తహశీల్దార్ వద్దకు బాధితురాలు మెడ బలిమి సుబ్బమ్మ తో పాటు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుజాత మర్యాద పూర్వకంగా కలసి సమస్యను వెల్లడిస్తున్న సమయంలోతహశీల్దార్ ఒక్కసారిగా ఆగ్రహంతో దళిత మహిళల పట్ల అగౌరవంగా, అసభ్యకరంగా దూషిస్తూ బయటకు పంపించడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఇటువంటి అధికారుల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల వ్యవస్థకి చెడ్డపేరు వస్తుందంటూ, కనీసం దళిత మహిళల పట్ల కనీస గౌరవం మర్యాద కూడా లేకుండా దుర్భాషలకు దిగడం సమంజసం కాదని, వెంటనే సుజాత సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంబంధిత మండల రెవిన్యూ తహశీల్దారు విధి నిర్వహణ నిర్లక్ష్యం ధోరణి, మహిళల పట్ల ఆ గౌరవంగా పదజాలాలతోఏక వచనాలుఉపయోగించి దూషించరంటూ, వెంటనే అతని పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు దరఖాస్తుని ట్రైనింగ్ ఎస్సైయం.సైదా బాబుకు అందించడమైనది. ఆమెతో పాటు బాధితురాలు మెడ బలిమి సుబ్బమ్మ కూడా ఉన్నారు .

పశువైద్యుల జాడెక్కడ



కొడంగల్ ప్రతినిధి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని, బాలంపేట్, గ్రామంలో పశువుల, వైద్యుల జాడే లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గత ఆరు నెలల నుండి ఇక్కడ పశు వైద్యులు సమయానికి అందుబాటులో ఉండటం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇక్కడ పని చేస్తున్న పశు వైద్యులు వేరే మండలానికి ట్రాన్స్‌ఫర్ కావడంతో ఇక్కడ పశువుల కు ఏరోగం వచ్చిన గోకపసల్వాద్, పశు వైద్యులను, సంప్రదిస్తున్నామని, అక్కడున్న ప్రజలు సోమవారం విలేకర్లకు తెలిపారు, గతంలో కూడా పలుమార్లు, అధికారులకు మొరపెట్టుకున్న లాభం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు, ఇక్కడ పశువుల డాక్టర్ ను వెంటనె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు, వెంటనే స్పందించి, గ్రామంలో ఉన్న పశు వైద్య శాలను నిరుపయోగం కాకుండ చూడాలని అలాగే ఇక్కడ ఎల్లపుడు పశువైద్యుడు, అందుబాటులో ఉండే విదంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

జయలలితకు సరైన చికిత్స అందించలేదు

– విదేశాలకు తీసుకెళ్లి ఉంటే ఆమె బతికేవారు

– తమిళనాడు న్యాయశాఖ మంత్రి సీవీ షణ్ముగం

చెన్నై, డిసెంబర్31 : జయలలితను విదేశాలకు తీసుకెళ్లి చికిత్స అందించి ఉంటే ఆమె బతికేవారని తమిళనాడు న్యాయశాఖ మంత్రి సీవీ షణ్ముగం ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రిలో చేరిన వెంటనే జయలలితను మెరుగైన చికిత్స అందించలేదని అన్నారు. విదేశాలకు తరలించి ఉంటే ఆమె బతికి ఉండేవారని ఆయన అన్నారు. జయలలితను విదేశాలకు తీసుకెళ్లకుండా ఉండేందుకు కావాలని కుట్రలు పన్నినట్లు ఆయన ఆరోపించారు. 'జయలలితకు యాంజియోగ్రామ్ చేయడాన్ని ఎవరు వ్యతిరేకించారని ప్రశ్నించారు. అమ్మ మృతి వెనుక అన్నీ అనుమానాలే దాగి ఉన్నాయని, దీనిపై విచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని షణ్ముగం డిమాండ్ చేశారు. తమిళనాడు ఆరోగ్యశాఖ సెక్రటరీ జె.రాధాకృష్ణన్, అపోలో ఆస్పత్రి యాజమాన్యంతో కలిసి కుట్రలు పన్ని అమ్మకు సరైన చికిత్స అందించలేదంటూ కేసు విచారిస్తున్న కమిషన్ కౌన్సిల్ ఆరోపిస్తోంది. జయలలిత హాస్పిటల్‌లో చీఫ్ సెక్రటరీగా ఉన్న పి.రామమోహనరావు చికిత్సకు సంబంధించి తప్పుడు ఆధారాలు చూపించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలను హెల్త్ సెక్రటరీ రాధాకృష్ణన్, అపోలో హాస్పిటల్స్ తోసిపుచ్చింది. కావాలనే నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని రాధాకృష్ణన్ ఖండించారు. 2016 సెప్టెంబరు 22న జయలలిత అనారోగ్యంతో చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి 75రోజుల పాటు చికిత్స పొందిన అమ్మ.. అదే ఏడాది డిసెంబరు 5న తుదిశ్వాస విడిచారు. అమ్మ మృతిపై పలు అనుమానాలు రేకెత్తడంతో అన్నాడీఎంకే ప్రభుత్వం విచారణ కమిటీకి ఆదేశించింది. వచ్చే నెల సీఎం పళనిస్వామితో పాటు పలువురు కీలక నేతలను ఈ కేసులో భాగంగా విచారణ జరపనున్నారు.

చంద్రబాబుకు విలువలు లేవు

– ఆయనపై కోర్టు ధిక్కారం కేసు పెట్టాలి
– వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ, డిసెంబర్31 : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి విలువలు లేవని వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి విమర్శించారు. సోమవారం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైకాపా నేతలు పార్లమెంట్ ఆవరణం ఎదుట ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబుకు విలువలు లేవని చెప్పడానికి ఆదివారం ఆయన చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని విమర్శించారు. గత నాలుగేళ్లుగా బీజేపీతో టీడీపీ చేసింది సంసారమా? లేక వ్యభిచారమా? అన్నది చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు ఓ వ్యభిచారా? అని ప్రశ్నించారు. డిసెంబర్ 31లోపు ఏపీలో హైకోర్టు భవనం నిర్మాణం పూర్తవుతుందని చంద్రబాబు సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సాధారణంగా రాష్ట్రానికి హైకోర్టు వస్తుందంటే ఎవరైనా సంతోషిస్తారనీ, కానీ చంద్రబాబు మాత్రం ఇప్పుడు తెగ బాధపడుతున్నారని సాయిరెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం లేఖ రాస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. హైకోర్టు అఫిడవిట్ విషయంలో చంద్రబాబుపై కోర్టు ధిక్కార నేరం కింద కేసు పెట్టి జైలు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఏపీలో చంద్రబాబు రూ.4 లక్షల కోట్లు దోచుకున్నారనీ, జగన్ ముఖ్యమంత్రి కాగానే ఈ మొత్తాన్ని కక్కిస్తామని హెచ్చరించారు. అంతకు ముందు ఆయన ట్వీట్ చేస్తూ చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. మీది లీడర్ స్థాయి కాదు మేనేజర్ లెవల్ మాత్రమే అని కేసీఆర్ మర్యాద చూపారని, ఆంధ్రా ప్రజలైతే మిమ్మల్ని దళారీ అనుకుంటున్నారని.. చంద్రబాబును ఉద్దేశిస్తూ వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి సోమవారం ట్వీట్ చేశారు. మీజీవితంలో ప్రజల కోసవేం చేయలేదని, దోచుకోవడానికి, దళారీ పనుల కోసమే ముఖ్యమంత్రి పదవిని వాడుకున్నార'ని విజయ సాయి రెడ్డి ఘాటుగా స్పందించారు. 2014లో జగన్, కేసీఆర్ వెనుక సోనియా ఉంది.. మోదీతో జతకడితే రాష్ట్రానికి మేలని చంద్రబాబు చెప్పారని, 2018లో జగన్, కేసీఆర్ వెనుక మోదీ ఉన్నాడు. సోనియాతో జతకడితే రాష్ట్రానికి మేలని చంద్రబాబు చెబుతున్నారని అన్నారు. 'అమరావతిలో హైకోర్టుకు మేం రెడీ అని సుప్రీం కోర్టుకు చెప్పింది నిజం అనుకోవడం వెనుక జగన్ కేసుల కుట్ర ఉందన్నారు. ప్రజలకు మాత్రం ఒక్కటి బాగా అర్థమైందని, చంద్రబాబుకు పిచ్చి ఉందని, 2019లో ఇది మరింత ముదురుతుందని విజయసాయి ట్వీట్ చేశారు.

ఘనంగా స్వామివారి కళ్యాణోత్సవం



ఓల్డ్ బోయిన్‌పల్లి (మేడ్చల్), డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లిలోని హస్మత్ పేటలో గల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శ్రీ మల్లిఖార్జున గొల్ల కేతమ్మ, బలిజ మేడలమ్మ కల్యాణోత్సవం కార్యక్రమాలు రంగ రంగ వైభవ పేతంగా జరిగాయి. ప్రతి యేటా నిర్వహించే ఈ కల్యాణోత్సవాలు ఈ సారికూడ ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున జరిగిన, కల్యాణం, అగ్నిగుండం, రుద్రాభిషేకం, కొట్నం, తదితర కార్యక్రమాలు తిలకించడానికి కంటోన్మెంట్, సికింద్రాబాద్, పాతబోయిన్ పల్లి నుంచి భక్తులు పాల్గొన్నారు. యాదవ సంఘం వారు నిర్వహించిన ఆయా కార్యక్రమాలలో ఒగ్గు పూజారులు పూజ,కల్యాణం కథలతో నృత్యం చేస్తు, పాటలు పాడుతూ భక్తుల చూడముచ్చటగా జరిపారు. స్థానిక కార్పోరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ముఖ్య అతిధిగా విచ్చేసి పూజలు నిర్వహించారు.

108వాహనాల కొనుగోళ్లలో అవినీతి

– తెలంగాణలో కంటే 4లక్షలు ఎక్కువ ఖర్చుచేశారు

– తెలంగాణ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

రంగారెడ్డి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : ఏపీలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని, పైగా తెలంగాణపై ఇష్ట మొచ్చినట్లు మాట్లాడుతున్నారని తెలంగాణ మాజీ మంత్రి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 108 వాహనాల కొనుగోళ్లలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఒక్కో108వాహనానికి తెలంగాణ ప్రభుత్వం కంటే రూ. నాలుగు లక్షలు ఎక్కువగా పెట్టి ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేసిందని, దీని వెనుక అవినీతి జరిగిందని ఆయన తెలిపారు. జన్మభూమి కమిటీలతోనే చంద్రబాబు సర్కార్ అవినీతి మొదలైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఎంగా ఉన్న సమయంలోనూ చంద్రబాబు మహబూబ్‌నగర్‌లో కరువు పేరుతో ప్రపంచబ్యాంకు నిధులను తెచ్చి దోచుకున్నారని మండిపడ్డారు. అవినీతికి కేరాఫ్‌గా నిలిచే చంద్రబాబు కేసీఆర్‌ను విమర్శించటం సిగ్గుచేటన్నారు. పద్నాలుగేళ్లు పోరాడి తెలంగాణను తెచ్చిన కేసీఆర్, నాలుగేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించారని అన్నారు. కేసీఆర్ నాలుగున్నరేళ్ల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను చూసి ప్రజలు మరోసారి బ్రహ్మరథం పట్టి గెలిపించారన్నారు. చంద్రబాబు, రాహుల్, మోదీ ఇలా ఎంతమంది వచ్చి అసత్య ప్రచారాలు చేసినా, డబ్బును ఎదచల్లినా ప్రజలు మాత్రం కేసీఆర్‌తోనే మా అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మారని తెలిపారు. ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా కేసీఆర్ ముందుకు సాగుతున్నారన్నారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు అవినీతిపై ప్రచారం చేస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు.

వైసీపీలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

– పార్టీ కండువాకప్పి ఆహ్వానించిన జగన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : అనంతపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి సోమవారం వైసీపీలో చేరారు. శ్రీకాకుళం జిల్లాలో పాదయాత్ర చేస్తున్న పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి.. ఆయన సమక్షంలో గురునాథ్‌రెడ్డి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా గురునాథ్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి.. వైఎస్ జగన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలపై చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోగా.. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం నచ్చకనే టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధితోపాటు జిల్లా అభివృద్ధి చెందుతుందన్న ఆశతోనే ఆనాడు తాను టీడీపీలో చేరాను తప్ప...తన స్వప్రయోజనాలు, పదవులను ఆశించి పోలేదని ఆయన వివరణ ఇచ్చారు. ఈ ఐదేళ్ల పాలనలో చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. కేవలం సొంత అభివృద్ధే అజెండాగా బాబు పని చేస్తున్నాడని ఆయన మండిపడ్డారు. హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా నీటితో కరువు జిల్లాకు సాగునీరు అందిస్తారనుకుంటే అరకొరగా చెరువులు నింపడం తప్పితే ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదన్నారు. రూ.వందల కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టు కాస్తా...ఒట్టిసీమగా మారిందన్నారు. సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సాకుగా చూపుతూ.. బీజేపీపై బురదజల్లే విధంగా వ్యవహరిస్తున్నాడు తప్పితే.. అభివృద్ధి చేయాలనే ఆలోచన ఏమాత్రం లేదన్నారు. 60ఏళ్లు ఏకదాటిగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక రాష్ట్ర విభజనతో ఏపీలో ఏమైందో అందరికి తెలుసన్నారు. అలాంటి పార్టీతో పొత్తు పెట్టుకొని చంద్రబాబు రాష్ట్రానికి మేలు చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. అనైతిక పొత్తులను ప్రజలు స్వాగతించరన్నారు. ఇందుకు తెలంగాణ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. చిత్తశుద్ధిలేని టీడీపీతో కలిసి ప్రయాణం చేస్తే భవిష్యత్ తరాలకు అన్యాయం చేసిన వారమవుతామన్నారు. చిన్న పొరపాటుతో అనాడు రాజకీయ భిక్ష పెట్టిన దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబాన్ని వదులుకోవాల్సి వచ్చింది తప్పితే... మరొకటి కాదన్నారు.

పీటీసీని మరింత అభివృద్ధి చేస్తాం

విజయనగరం, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : వచ్చే ఏడాది పోలీస్ శిక్షణ కళాశాలని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని ప్రిన్సిపల్ బి.మెహర్ బాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్ శిక్షణ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ... 2018 లో పోలీస్ శిక్షణ కళాశాలలో పలు అభివృద్ధి పనులు చేసి మంచి పేరు సంపాదించుకున్నామన్నారు. 2019లో కూడా పిటిసి గ్రౌండ్‌లో అత్యాధునిక అథ్లెటిక్ ట్రాక్ ఎనిమిది లైన్స్ తో వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని ప్రకటించారు. కొత్తగా వేసిన బోర్ నుండి నీటిని నిల్వ చేసేందుకు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేసి ఎక్కడికక్కడ పైపులు వేస్తామన్నారు. శిక్షణకి వచ్చే అభ్యర్థుల కోసం డిజిటల్ క్లాస్ రూములను తయారు చేయడానికి, పిటిసి కి వచ్చే విఐపి లు ఉండేందుకు మంచి గెస్ట్ హౌస్, కొన్ని రూమ్ లు రినోవేషన్ చేయడానికి కూడా ప్రణాళికలు వేస్తున్నామని తెలిపారు. గేట్ వద్ద ఉండే సెంట్రీకి ఒక్క రూమ్ ఏర్పాటు చేసేందుకు, జిల్లా కలెక్టర్ సింథటిక్ టెన్నిస్ కోర్టు కట్టేందుకు దృష్టి సారించామని చెప్పారు. శిక్షణ సిబ్బంది కోసం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, మరిన్ని సౌకర్యాల సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. జనవరి 2 నుండి కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ కి పదోన్నతులు సాధించిన 300మంది పోలీస్‌లు శిక్షణకి వస్తున్నారని తెలిపారు. వచ్చేఏడాది మెరుగైన ఫలితాలు సాధించి మంచి పేరు వచ్చేందుకు కృషిచేస్తామని ప్రిన్సిపల్ బి. మెహర్‌బాబు పేర్కొన్నారు.

శ్రీ గోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం



బాలానగర్(మేడ్చల్), డిసెంబర్ 31, (న్యూస్‌పేజ్) : బాలానగర్ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య జనవరి 10వ తేదీన నిర్వహించనున్న శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారి చేతుల మీదుగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును స్వామివారి కల్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.

అగస్టా వెస్ట్‌లాండ్‌పై సిబిఐకి తానే ఆదేశించా

న్యూఢిల్లీ,డిసెంబర్31 : రక్షణకు సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీల ప్రమేయం ఏ ఒప్పందంలోనూ లేదని మాజీ రక్షణ మంత్రి, ఆ పార్టీ సీనియర్ నేత ఏ కే ఆంటోనీ చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అగస్టా వెస్ట్‌లాండ్ వీవీఐపీ హెలికాప్టర్ల ఒప్పందంతోపాటు ఏ ఒప్పందంలోనూ సోనియా, రాహుల్ ప్రమేయం లేదని తెలిపారు. అగస్టా వెస్ట్‌లాండ్ కేసులో సీబీఐ దర్యాప్తుకు తానే ఆదేశించినట్లు తెలిపారు. తాను రక్షణ మంత్రిగా పని చేసినపుడే అగస్టా వెస్ట్‌లాండ్ ఒప్పందం కుదిరిందన్నారు. ఒప్పందాల్లో కానీ, రక్షణ పరికరాల కొనుగోలులో కానీ సోనియా, రాహుల్ ప్రమేయం లేదన్నారు. వారు ఎన్నడూ జోక్యం చేసుకోలేదన్నారు. అధికారుల బృందం మదింపు నివేదిక మేరకే అగస్టా వెస్ట్‌లాండ్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఒప్పందంలో అవినీతి జరిగినట్లు ఇటలీ నుంచి నివేదిక వచ్చినపుడు, తాను సీబీఐ దర్యాప్తుకు ఆదేశించానని ఆంటోనీ తెలిపారు. సీబీఐ దర్యాప్తుకు ఆదేశించినది నరేంద్ర మోదీ ప్రభుత్వం కాదన్నారు. అగస్టా వెస్ట్‌లాండ్‌పై ఇటలీలో పోరాడాలని తమ ప్రభుత్వం అసాధారణ నిర్ణయం తీసుకుందన్నారు. అంతిమంగా తాము ఈ కేసులో విజయం సాధించామన్నారు.

'ఉత్తమ ఉపాధ్యాయుల'కు న్యూ ఇయర్ గిఫ్ట్

– సర్వీసు మరో ఏడాది పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రస్తుతం వారికున్న సర్వీసు మరో ఏడాది పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ విషయాన్ని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధిత్యనాథ్ దాస్ తెలిపారు. ప్రాథమిక విద్యను మరింత బలోపేతంగా దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబర్చి జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు సొంతం చేసుకున్న ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని భావిస్తోంది. దీనిలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ఉద్యోగ విరమణ నాటికి మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండే వారి సేవలను మరో ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలుల్లోకి వస్తాయని ఆ ప్రకటనలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధిత్యనాథ్ దాస్ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి 50000 విరాళం..



పరవాడ, డిసెంబర్ 31 (న్యూస్‌పేజ్) : పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ తిక్కవానిపాలెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ అమ్మవారి ఆలయం నిర్మాణం కోసం వైయస్సార్ సిపి పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ 50000 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు బొంది ఆచ్చిబాబు చేపల సోములమ్మ వైస్ ప్రెసిడెంట్ సూరాడ తాతబాబు చేపల అప్పలరాజు బయ్యేడు నూకాలు నూకరాజు రాజయ్య దాసరి రాజు మమ్మిన వెంకటరమణ పాల్గొన్నారు.

అత్యవసర విచారణకు కుదరదు.. : సుప్రీం

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : హైకోర్టు విభజనపై అత్యవసర విచారణ చేపట్టాలన్న అభ్యర్థనను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. జనవరి 2న సాధారణ విచారణ చేపడతామని స్పష్టంచేసింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలో నిర్మిస్తున్న భవనం పూర్తయ్యే వరకు హైదరాబాద్ నుంచి హైకోర్టు తరలింపు నిర్ణయం వాయిదా వేయాలని ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం అత్యవసర విచారణ చేపట్టాలని కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్ ఈ పిటిషన్‌ను విచారణ స్వీకరించినప్పటికీ.. అత్యవసర విచారణను చేపట్టలేమని స్పష్టంచేశారు. సుప్రీం కోర్టుకు శీతకాల సమావేశాలు కొనసాగుతున్నందున జనవరి రెండున కోర్టు ప్రారంభమైన రోజు సాధారణ విచారణ చేపడతామని తెలిపారు. హైకోర్టు భవనాలు, జడ్జిల నివాస సముదాయాలు, ఇతర మౌలిక వసుతులు పూర్తయ్యే వరకు హైకోర్టు విభజన వాయిదా వేయాలని కూడా న్యాయవాదుల సంఘం కోరింది. మరోవైపు హైకోర్టు విభజన అవసరమేనంటూ తెలంగాణ ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టులో కేవియట్ దాఖలు చేసింది.

– ఏపీ న్యాయవాదులకు ఆత్మీయ వీడ్కోలు..

ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తులు, లాయర్లు తరలివెళ్తుండటంతో ఉమ్మడి హైకోర్టు వద్ద వాతావరణం హడావిడిగా మారింది. ఆంధ్రా ప్రాంతానికి వెళ్తున్న న్యాయమూర్తులకు తెలంగాణ లాయర్లు, న్యాయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 1వ తేది నుంచి రెండు హైకోర్టులుగా విడిపోవడంతో ఒకవైపు హడావిడి మరోవైపు సహచర సిబ్బంది వెళ్లిపోతుండటంతో ఉద్విగ్న వాతావరణం నెలకొంది.

ఇన్నేళ్లు వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని ఫొటోలు తీసుకుంటూ ఆత్మీయ వీడ్కోలు పలుకుతున్నారు. ఏపీకి సిబ్బందిని, లాయర్లను తరలించేందుకు అమరావతి నుంచి ప్రత్యేక బస్సులను పంపించారు. సోమవారం సాయంత్రం ఏపీ చేరుకోనున్న న్యాయమూర్తులకు విజయవాడలోని ఓ హోటల్లో బస ఏర్పాట్లు చేశారు.

– నేడు హైకోర్టు చీఫ్ జస్టిస్‌ల ప్రమాణస్వీకారం..

మంగళవారం ఉదయం 8.30కి తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. అదేవిధంగా ఉ. 11.30కి ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ ప్రవీణ్‌కుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు కార్యకలాపాల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. హైకోర్టు కార్యకలాపాలకు, జడ్జిలు, అధికారుల వసతికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. జనవరి 1వ తేదీన హైకోర్టు చీఫ్ జస్టిస్, ఇతర జడ్జిల ప్రమాణ స్వీకారానికి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాట్లు చేశారు. హైకోర్టు కార్యాలయం కోసం ఎంజీ రోడ్డులోని ఏపీఏటీ భవనంలో 10,000 చదరపు అడుగులు కేటాయిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ ఉత్తర్వులు ఇచ్చారు. దీనిలో ఫర్నీచర్ సమకూర్చాలని సీఆర్‌డీఏను ఆదేశించారు. హైకోర్టు కార్యకలాపాలకు అవసరమైన కంప్యూటర్లను సమకూర్చాలని ఐటీ శాఖను ఆదేశించారు. హైకోర్టు జడ్జిలు, రిజిస్ట్రార్లకు నోవోటెల్ హోటల్‌లో వసతి ఏర్పాటు చేయాలని ప్రొటోకాల్ డైరెక్టర్‌ను ఆదేశించారు. ఇతర న్యాయ శాఖ అధికారులకు స్టేట్ గెస్ట్‌హౌస్ లో వసతి ఏర్పాటు చేయనున్నారు.

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుపతి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారి సర్వదర్శనానికి 14 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. శ్రీవారి సాధారణ సర్వదర్శనానికి 6 గంటల సమయం పడుతోంది. టైమ్ స్లాట్ టోకెన్లు పొందిన భక్తులకు 3 గంటల సమయం పడుతోంది. నిన్న ఆదివారం సెలవు దినం, నేడు ఈ సంవత్సరం చివరి రోజు కావడంతో స్వామివారిని దర్శించుకునే భక్తుల తాకిడి పెరిగింది. ఆదివారం శ్రీవారిని 90369 మంది భక్తులు దర్శించుకున్నారు. నిన్న 21610 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఆదివారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.97 కోట్లుగా లెక్కించారు.

ఎట్టకేలకు తిరుమల కిడ్నాప్ కథ సుఖాంతం

తిరుపతిడి, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : తిరుమలలో కిడ్నాప్‌కు గురైన చిన్నారి వీరేశ్ సురక్షితంగా దొరికాడు. మహారాష్ట్రకు చెందిన ప్రశాంత్ దంపతులు తిరుమలలో నిద్రిస్తుండగా 16 నెలల వీరేశ్ ను విశ్వంభర అనే దుండగుడు ఎత్తుకెళ్లాడు. గత శుక్రవారం ఈ ఘటన జరిగిన వెంటనే అప్రమత్తమయిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజీల ద్వారా గాలింపును ముమ్మరం చేశారు. పిల్లాడిని ఎత్తుకు వెళుతున్న నిందితుడి ఫొటోలను వైరల్ చేశారు. దీంతో మహారాష్ట్రలో నిందితుడు విశ్వంభరను అక్కడి పోలీసులు పట్టుకున్నారు. తాజాగా మహారాష్ట్ర పోలీసులు చిన్నారి వీరేశ్ ను, నిందితుడు విశ్వంభరను కోర్టు సమక్షంలో చిత్తూరు పోలీసులకు అప్పగించారు. దీంతో అధికారులు నిందితుడితో పాటు చిన్నారిని తీసుకుని ఏపీకి బయలుదేరారు.

ఇంటివాడు కాబోతున్న హీరో విశాల్

చెన్నై, డిసెంబర్31 :

సినీ హీరో, తమిళ చలనచిత్ర నిర్మాత విశాల్ ఈ మధ్య హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. కొందరు ప్రొడ్యూసర్స్‌తో విశాల్‌కి ఉన్న విభేధాల కారణంగా వారు సంఘం కార్యాలయానికి తాళం వేయడం, విశాల్ తాళం పగలగొట్టడం, పోలీసులు విశాల్‌ని అదుపులోకి తీసుకోవడం లాంటి పరిణామాలు ఇటీవల చెన్నైలో జరిగాయి. తమిళ ఫిలిం సర్కిల్స్‌లో ఈ విషయం చాలా చర్చనీయాంశంగా మారింది. తాజాగా తన పెళ్లి వార్తతో మరోసారి హాట్ టాపిక్‌గా నిలిచాడు విశాల్. అనీశా అనే యువతితో విశాల్ వివాహం జరగబోతున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ విషయాన్ని ఆయన తండ్రి, ప్రముఖ నిర్మాత జీకే రెడ్డి కోలీవుడ్ మీడియా వర్గాలతో చెప్పినట్లు తెలుస్తోంది. త్వరలో హైదరాబాద్‌లో నిశ్చితార్థ వేడుకను నిర్వహించనున్నారట. పెళ్లికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే నడిగర్ సంఘం కోసం కొత్త భవనాన్ని నిర్మించిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని గతంలో విశాల్ శపథం చేశాడు. కాబట్టి ప్రస్తుతానికి నిశ్చితార్థ పనులు మొదలుపెట్టే పనిలో ఆయన కుటుంబీకులు ఉన్నట్లు కోలీవుడ్ వర్గాల సమాచారం. అయితే ఈ నిశ్చితార్థ వేడుకను హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్‌లో నిర్వహించనున్నారని సమాచారం. ఈవేడుకకు టాలివుడ్ ప్రముఖులు హాజరవనున్నట్లు సమాచారం. సినీ నటి వరలక్ష్మి శరత్‌కుమార్‌ను విశాల్ పెళ్లి చేసుకోబోతున్నట్లు గతంలో వార్తలు వెలువడ్డాయి. దీనిపై ఇటీవల వరలక్ష్మి ట్విటర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. విశాల్ తనకు కేవలం మంచి స్నేహితుడని అన్నారు.



లెస్బియన్ కసాండ్రా!

స్వలింగ సంపర్కం, లెస్బియన్‌ల గురించి దశాబ్దం క్రితమే బాలీవుడ్‌లో సినిమాలు వచ్చాయి. ఇటీవల సుప్రీంకోర్టు కూడా వారికి అనుకూలంగా తీర్పునివ్వడంతో ఈ కాన్సెప్టుతో మరిన్ని సినిమాలు రూపొందనున్నాయి. తాజాగా ఈ కథాంశంతోనే ఓ బాలీవుడ్ సినిమా తెరకెక్కుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. 'ఏక్ లడకీ కో దేఖాతో ఐసా లగా' పేరుతో రూపొందుతున్న సినిమాలో సోనమ్ కపూర్, దక్షిణాది నటి రెజీనా కసాండ్ర నటిస్తున్నారు. ఇప్పటికే విడులైన ఈ సినిమా ట్రైలర్ ప్రకారం ఈ సినిమాలో రెజీనా, సోనమ్ ప్రేమికులని తెలుస్తోంది. అంటే లెస్బియన్ లవ్. ఫిబ్రవరి ఒకటో తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో అనిల్ కపూర్, జూహీ చావ్లా ప్రధాన పాత్రల్లో నటించారు.

తెరాసా ఆధ్వర్యంలో సంబురాలు..



వర్ధన్నపేట(వరంగల్ రూరల్), డిసెంబర్31 (న్యూస్‌పేజ్) :

వర్ధన్నపేట పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో భాగంగా వర్ధన్నపేట ఎంపీపీ మార్నేని రవీందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మార్నేని రవిందర్ రావు మాట్లాడుతూ 2018 సంవత్సరం విజయవంతంగా ముగించుకుని వచ్చే2019 సంవత్సరం లోకి అడుగు పెడుతున్న తరుణంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి టిఆర్ఎస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్నపేట మండల ఎన్నికల ఇంచార్జ్ ఇల్లందుల సుదర్శన్ మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ అన్నమనేని మోహన్ రావు మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు రహీం మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ అయినవోలు మండల అధికార ప్రతినిధి మిద్దె పాక రవీందర్ నాయకులు ఎలెందర్ రెడ్డి,తోటకూరి శ్రీధర్,పూజారి రఘు ,బొంత కాంతం ,పులి శ్రీనివాస్ మైస అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ కోహ్లీనే టాప్

– టెస్ట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసిన ఐసీసీ



న్యూఢి, డిసెంబర్31 : ఆస్ట్రేలియా గడ్డపై జరుగుతున్న టెస్టు సిరీస్‌లో నిలకడగా రాణిస్తున్న భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ.. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో నెం.1 స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. సోమవారం ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌ను ప్రకటించగా.. మెల్‌బోర్న్ వేదికగా ఆదివారం ముగిసిన మూడో టెస్టు మ్యాచ్‌లో 82 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ మూడు పాయింట్లు చేజార్చుకున్నప్పటికీ.. 931 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు.

ఆ తర్వాత న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ 897 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా.. అతనికి కోహ్లీకి మధ్య వ్యత్యాసం 34 పాయింట్లు ఉంది. ఇక అడిలైడ్, మెల్‌బోర్న్ టెస్టులో శతకాలు బాదిన చతేశ్వర్ పుజారా 834 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. మెల్‌బోర్న్ టెస్టుతో భారత్ జట్టులోకి అరంగేట్రం చేసిన ఓపెనర్ మయాంక్ అగర్వాల్ 76, 42 పరుగుల చేసి 67వ స్థానంతో తన ప్రస్థానాన్ని ప్రారంభించగా.. యువ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఏకంగా 10 పాయింట్లు ఎగబాకి 38వ స్థానంలో నిలిచాడు. ఇక బౌలింగ్ విభాగంలో.. మెల్‌బోర్న్ టెస్టులో 9 వికెట్లు పడగొట్టిన జస్‌ప్రీత్ బుమ్రా 12 స్థానాలు ఎగబాకి 16వ ర్యాంక్‌కి చేరుకున్నాడు. టీమ్ ర్యాంకింగ్స్‌లో.. ఆస్ట్రేలియా గడ్డపై రెండు టెస్టుల్లో గెలుపొందిన భారత్ 116 పాయింట్లతో అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకోగా.. తర్వాత స్థానంలో ఇంగ్లాండ్ (108), న్యూజిలాండ్ (107), దక్షిణాఫ్రికా (106), ఆస్ట్రేలియా (102) టాప్-5లో నిలిచాయి.

ఈ యేడాది మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి 2019 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనేక ఆకాంక్షలు, లక్ష్యాలతో మొదలయ్యే ఈ కొత్త సంవత్సరం అందరి కోరికలు నెరవేర్చాలన్నారు. గత నాలుగున్నర ఏళ్ళ పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించుకొని, మరోసారి తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి, కేసీఆర్ సీఎం అయ్యారని, ప్రజలిచ్చిన ఈ తీర్పు ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచింది అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈసారి మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మన రాష్ట్రాన్ని దేశంలో అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టే మహాయజ్ఞంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. తెలంగాణలో రైతును రాజు చేసి, వ్యవసాయాన్ని పండగ చేసి, తెలంగాణని కోటి ఎకరాల మాగాణి చేసేందుకు సీఎం కేసీఆర్ తలపెట్టిన ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసి తెలంగాణ తల్లికి పచ్చల హారం బహుమతిగా సీఎం కేసీఆర్ అందిస్తారనే విశ్వాసం సంపూర్ణంగా ఉందన్నారు. రేపటి బంగారు తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై ప్రతి ప్రయోజనాన్ని పొందే లక్ష్యంలో ఈ 2019 సంవత్సరం శుభారంభం అవుతుందని కడియం శ్రీహరి ఆకాంక్షించారు.

చంద్రబాబు ఓ గజదొంగ.. : కన్నా

ప్రకాశం, డిసెంబర్31(న్యూస్‌పేజ్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ గజదొంగ అని ఏపీ బీజేపీ చీఫ్ కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. సోమవారం ప్రకాశం జిల్లాలో పర్యటించిన ఆయన ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. దొంగలతో కలిసి చంద్రబాబు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు చంద్రబాబు కన్ను దేశంపై పడిందనీ, దేశాన్ని దోచుకోవడానికి సిద్ధం అవుతున్నారని దుయ్యబట్టారు. అందుకే గతంలో తీవ్రంగా విమర్శించిన కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపారని వ్యాఖ్యానించారు. ఎక్కడ ఏంజరిగినా దాన్ని చంద్రబాబు ప్రధాని మోదీకి ముడిపెడుతున్నారని కన్నా మండిపడ్డారు. ఇది అసలు మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న చంద్రబాబు, నిర్మాణాలు పూర్తికాకుండానే హైకోర్టును తెచ్చుకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తెదేపా పాలనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేద ప్రజల ఇబ్బందులను తొలగించాల్సిన చంద్రబాబు కేవలం తన స్వార్థం కోసం తమ బినామీలకు దోచి పెట్టుకుంటూ రాష్ట్ర ప్రజలను గాలికొదిలేశారని ఆరోపించారు. రాష్ట్రానికి కేంద్రం ఏమీ చేయటం లేదు.. మేమే కష్టపడి పనిచేస్తున్నాం.. అభివృద్ధి చేస్తున్నామని చంద్రబాబు అనడం సిగ్గుచేటన్నారు. కేంద్రం రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తుందని, విడతల వారిగా నిధులనుసైతం విడుదల చేస్తుందని కన్నా తెలిపారు. కానీ చంద్రబాబు నాయుడు ఆ నిధులను వేరే వాటికి మళ్లించుకుంటూ, కమిషన్లు తింటూ కేంద్రం నిధులేమీ ఇవ్వలేదంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. మోదీ పర్యటన షెడ్యూల్‌లో తేడాలు రావడంతో వాయిదా పడిందని, దానిని కూడా టీడీపీ నేతలు శ్వేతపత్రాలకు సమాధానం చెప్పలేకనే వాయిదా వేసుకున్నారంటూ చెప్పుకోవటం సిగ్గుచేటని అన్నారు. శ్వేతపత్రాల్లో అన్ని అబద్ధాలేనని, ఫిబ్రవలో మోడీ పర్యటన ఉంటుందని, అప్పుడు చంద్రబాబు నాయుడు బండారం బయటకు వస్తుందన్నారు. కేవలం కమిషన్లు, సంపాదన, బినామీలకు దోచిపెట్టడమే నాలుగేళ్ల పాలనలో చంద్రబాబు చేసిన పనులని అన్నారు. ప్రజలంతా చంద్రబాబును రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.

కుంతియాతో కాంగ్రెస్..

– మొదటిపేజీ కొనసాగింపు..

ఏర్పాటు చేస్తామని అన్నారు. కలెక్టర్లపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ఈసీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈవీఎంల ట్యాంపరింగ్‌పై హైకోర్టుకు వెళ్తామని అన్నారు. కేసుల్లో క్లీన్‌చిట్ కోసమే మోదీకి కేసీఆర్, నవీన్ పట్నాయక్ మద్దతు పలుకుతున్నారని కుంతియా ఆరోపించారు. మరోవైపు తెలంగాణ వ్యవహారాల కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కుంతియాతో టీ-కాంగ్రెస్ నేతలు భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని గోల్కొండ హోటల్‌లో జరిగిన భేటీలో ఏఐసీసీ కార్యదర్శి సలీం, టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, షబ్బీర్ అలీ, రేవంత రెడ్డి, మధుయాష్కీ, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. తక్కువ ఓట్లతో ఓటమి చెందిన అభ్యర్థులతో సమీక్షించారు. ఎన్నికల్లో ఓటమికి గల కారణాలపై ఈ సమావేశంలో చర్చించినట్టు సమాచారం. దీంతో పాటు, తక్కువ ఓట్లతో ఓడిన అభ్యర్థులతో చర్చించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలైవడంపై ఎలాంటి అనుమానాలు ఉన్నా న్యాయపోరాటం చేసేందుకు సిద్ధమవ్వాలని నిర్ణయించారు. కాగా, టీపీసీసీ లీగల్ సెల్ న్యాయవాదులతో నేతలతోనూ చర్చలు జరిపారు.

ఆర్డినెన్సు ఉపసంహరించుకోవాలి

– పంచాయతి ఎన్నికలలో బి.సి రిజర్వేషన్ల కుదింపు తగదు
– ప్రిన్సిపాల్ సెక్రెటరితో బి.సి నేతల చర్చలు

హైదరాబాద్, డిసెంబర్31 (న్యూస్‌పేజ్) : పంచాయత్ రాజ్ ఎన్నికలలో బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గిస్తూ జారి చేసిన ఆర్డినెన్సు ఉపసంహరించుకోవాలని పంచాయత్ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరిని కలిసిన జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య , బి.సి నేతలు గుజ్జ కృష్ణ, ఆ.సురేష్, నీల వెంకటేష్, అనంతయ్య, జైపాల్ ముదిరాజ్ చర్చలు జరిపారు. ఇటీవల రాష్ట ప్రభుత్వం గ్రామ పంచాయత్ ఎన్నికలలో బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గిస్తూ ఆర్డినెన్సు జారి చేసింది. దీని మూలంగా రాష్ట్రంలోని 2 కోట్ల మంది బి.సి తీవ్ర అసంతృప్తితో భాదపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి కులం-ప్రతి సామాజిక వర్గానికి వారి, వారి జనాభాప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి, కాని ఈ రాజకీయ పార్టిలు ప్రభుత్వాలు, కోర్టులు బి.సి. లకు అన్యాయం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బి.సి రిజర్వేషన్ల తగ్గించకుండ ప్రత్యమ్నాయ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రధానంగా బి.సి రిజర్వేషన్లపై హైకోర్టు లో ఇంటరియమ్ స్టే ఉంది. దీనిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలి. దీనిని తొలగిస్తే ఇటీవల జారి చేసిన ఆర్డినెన్సును కూడా వెంటనే ఉపసంహరించుకోవడానికి వీలవుతుంది. బి.సి రిజర్వేషన్లు తగ్గించకుండ ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు తీర్పు కొత్తగా వచ్చింది కాదని, 2010లోనే తీర్పు వచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత 2013లో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2014 ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు జరిపారు. అప్పటి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతం కు తగ్గించడానికి జీవో జారీ చేసింది, వెంటనే బీసీ సంఘాలు ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి బీసీ సంఘాలతో చర్చలు జరిపి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి, ప్రముఖులైన న్యాయవాదులను పెట్టి స్టే తీసుకువచ్చి 34 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో జరపాలన్నారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు పెట్టిన తరువాత బి.సి లలో మహిళల నాయకత్వం పెరిగింది. బలహీన వర్గాలలో సామాజిక స్పృహ రాజకీయ చైతన్యం పెరిగింది. అలాగే పేద ప్రజల వేష, భాష సంస్కృతిలో మార్పు వచ్చింది. ఈ దశలో రిజర్వేషన్ తగ్గిస్తే ప్రగతి, పురోగతి తగ్గుతుందన్నారు. సమన్య శాశ్వత పరిష్కారంగా పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టి జనాభా ప్రకారం బి.సి రిజర్వేషన్లు పెట్టాలని, అందుకోసం ముఖ్యమంత్రి అద్యక్షతన అఖిలపక్షాన్ని డిల్లికి తీసుకవెళ్లి ప్రధాన మంత్రితో చర్చలు జరపాలని సూచించారు.

Edited, printed, Published & Owned by RAJKUMAR KANDIKONDA, Printed at Uma Shankar Offset Printers, Radhika Theater lane, Girmajipet, Warangal Dist. Telangana State -506002 Published at #28-5-278, Loyola Colony, pegadapally, Reddypuram X Road, Hanamkonda, Warangal- 506001.